# సిఎం సాక్షిగా యాదాద్రిలో డిప్యూటీ సిఎంకు అవమానం..?

- ప్రోటోకాల్ ప్రకారమే నడుచుకున్నాం - ఈవో
- అందరిని గౌరవించే ఆచారం యాదగిరి గుట్టకు ఉంది - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి, ప్రభాతవార్త: యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి బ్రహోత్స వాల ప్రారంభోత్స వ సందర్భంగా తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి సహచర మంత్రి వర్యులతో కలిసి సోమవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు

2లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 12, మార్చి 2024

16 పేజీలు












వైభవోపేతంగా ప్రారంభమైన

# యాదగిరీషుని బ్రహ్మోత్సవాలు !

**శ్రీస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు**

**ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త: యాదగిరిగుట్టపై వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. బ్రహోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధన కార్యక్రమాలు శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కుటుంబసమేతంగా విచ్చేసి ప్రభుత్వం తరుపున శ్రీస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి బ్రహ్మోత్సవాలలో మొదటి కార్యక్రమమైన స్వస్తివాచనంకు దీపప్రజ్వలనతో ప్రారంభించారు.

16లో...





సీఎం హోదాలో మొదటిసారి యాదాద్రిని సందర్శించిన రేవంత్

# నెరవేరనున్న సొంతింటి కల



- ఇందిరమ్మ ఇండ్ల పథక ప్రారంభానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- నియోజకవర్గానికి 3,500ల ఇండ్లు, స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత
- ఇచ్చిన హామీని నిలుపుకున్న ప్రభుత్వం

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎంతోకాలంగా ఇండ్ల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టి అమలు చేసినప్పటికి పూర్తి స్థాయిలో పథకం ముందుకు సాగకపోవడంతో అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందలేదు. దీంతో సొంతింటి కల నెరవేరకుండా అసంతృప్తికి గురయ్యారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టి అర్హులందరికి అందిస్తామని ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పథక ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టడంతో నిరుపేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2 లో..

# యాదగిరీషుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు పాల్గొనేందుకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గీత దంపతులు, ఇతర మంత్రులు విచ్చేసారు. వీరి పర్యటన మొత్తం 1:40 నిమిషాల పాటు సాగింది. హైద్రాబాద్ నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో 10:08 నిమిషాలకు యాగశాల ఆవరణలో ముఖ్యమంత్రి దిగారు. అక్కడి నుండి 10.12 గంటలకు ప్రెసిడెన్షియల్ సూట్‌కు వెళ్ళి 15 నిమిషాల పాటు ప్రెసిడెంట్ సూట్‌లో బస చేశారు.

16లో...

# నెరవేరనున్న సొంతింటి కల

మొదటి పేజీ తరువాయి

సొంతింటి కళ నెరవేరబోతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది డిశంబర్ 28 నుండి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్షల సంఖ్యలో ధరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లాలో ఆరు గ్యారెంటీలకు గాను 3,62,203 ధరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,60,825 ధరఖాస్తులు వచ్చాయి. నల్గొండ జిల్లాలో 6,11,853 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ధరఖాస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ధరఖాస్తులు కూడా ఉన్నాయి. నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నారు. మొత్తంగా ఆరు నియోజకవర్గాల్లో 21000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయి. సూర్యాపేట జిల్లాలో 4 నియోజకవర్గాలు ఉన్నాయి. 14వేలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలు ఉన్నాయి. 7వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయి. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించినందున విధి విధానాలను సైతం ఖరారు చేశారు. గ్రామాల్లో విచారణ జరిపి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నారు. స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. స్థలం లేకపోతే అదనంగా మరో రూ.1లక్ష పెంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలు ఇందిరమ్మ ఇండ్లను పొందేందుకు కొతకాలంగా ఎదురుచూస్తున్నారు. స్థలం లేకపోయినప్పటికి ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఉన్నా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నారు. గ్రామసభల్లో అర్హులను ఎంపిక చేసి జాబితాలను జిల్లా కలెక్టర్లు మంత్రులకు పంపనున్నారు. ఇండ్లు మాత్రం మహిళల పేరిట మాత్రమే మంజూరు చేస్తారు. ఇంట్లో వితంతు మహిళలు ఉంటే వారి పేరునే మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి. తెల్ల రేషన్‌కార్డు తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. నేటికి గ్రామాల్లో ఎంతో మంది తెల్ల రేషన్‌కార్డులు లేక ఆరు గ్యారెంటీలకు దూరం అవుతున్నారు. పొందలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి ధరఖాస్తులు చేసుకున్న వారందరికి తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వ పథకాలన్ని వర్తించేలా చూడాలని కోరుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ధరఖాస్తులను విచారించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విధివిధానాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. నేటికి నిరుపేదలు సొంత ఇల్లు లేక అద్దె ఇండ్లలో చాలి చాలని సౌకర్యాల నడుమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలు ఎంతోమంది ఉన్నారు. పూరి గుడిసెల్లో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వర్షాకాలంలో ఇండ్లు కురవడంతో పూరిళ్ళలో ఉండలేని పరిస్థితి నెలకొంది. వేసవి కాలంలో సైతం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సొంతింటి కల నెరవేరుతుందనే ఆశతో కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం లాటరీ పద్ధతిలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లను కేటాయించగా అర్హులకు సైతం ఇండ్లు దక్కలేదు. దీంతో తిరిగి అద్దె ఇండ్లలోనే పూరి గుడిసెల్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి మొదటి విడతగా 3500ల ఇండ్లు కేటాయిస్తూ ఆ తరువాత కూడా అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో నిరుపేదల్లో ఆశలు రేకెత్తాయి.

# మోత్కూర్ పట్టణంలో పట్ట పగలే దొంగల హల్చల్

## -మహిళ మెడలో నుంచి దొంగలించిన నాలుగు తులాల పుస్తెలతాడు

## -విలువ సుమారుగా రూ.2,50,000

మోత్కూర్, ప్రభాతవార్త: పట్టపగలే దొంగల హల్చల్ చేస్తుండడంతో మోత్కూర్ పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం మిట్ట మధ్యాహ్నం బట్టు లింగయ్య ఇంట్లో భార్య భర్త లేని సమయంలో తాళాలు పగలగొట్టి రూ.లక్ష విలువైన వెండి, నగదు దోచుకెళ్లారు. 48 గంటలు గడవకముందే మోత్కూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కొత్త బస్టాండ్ వద్ద గంగారాం చంద్రయ్య పూల వ్యాపారి భార్య యాదమ్మ తన పూల కొట్టులో నిద్రిస్తుండగా ఆదివారం మధ్యాహ్నం పట్టపగలే బంగారు దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ముగ్గురు మహిళలు వచ్చి ఈ ప్రాంతంలో సంచరించినట్లు పరిసర ప్రాంత ప్రజలు తెలిపారు. ఆదివారం రాత్రి ఇంటికి వెళ్లి చూసుకునేసరికి పుస్తెలతాడు లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. పుస్తెలతాడు విలువ నాలుగు తులాల బంగారం కాగా సుమారుగా రూ.2,68వేలు విలువ ఉంటుందని బాధితులు తెలిపారు. వరుసగా మోత్కూర్ పట్టణంలో దొంగతనాలు జరుగుతూ ఉండటంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. 15 రోజుల క్రితం కూడా కొత్త బస్టాండ్‌లో రెండు తులాల బంగారం ప్రయాణికురాలు వద్ద దొంగిలించినట్లు స్థానికులు తెలిపారు. పట్టణంలో సిసి కెమెరాలు సరిగా పనిచేయకపోవడంతో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, ఎవరికి దొరకకుండా గుర్తించరాని విధంగా దొంగతనాలు జరుగుతున్నాయి. స్థానిక పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకొని దొంగతనాలు జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సిఎం సాక్షిగా యాదాద్రిలో డిప్యూటీ సిఎంకు అవమానం

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆలయ పండితులు ఆశీర్వచనం అందించే క్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని సోషల్ మీడియా సాక్షిగా అనేక మంది విమర్శలు చేశారు. వివరాల్లోకి వెళితే యాద్రాద్రి బ్రహోత్సవాల సందర్భంగా తొలి పూజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సతి సమేతంగా పాల్గొన్నారు. వీరి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,కొండా సురేఖ పాల్గొన్నారు.ఆశీర్వచనం సమయంలో సిఎం దంపతులకు ఇరువైపులా స్థానిక మంత్రులైనా ఉత్తమ్,కోమట్‌రెడ్డి దేవస్థానం ఏర్పాటు చేసిన పీటలపై కూర్చొనగా ఇరువైపులా చివరన డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ క్రింద కూర్చొన్నట్లుగా భక్తులకు కనిపించడంతో ఆలయ అధికారులు వివక్ష పాటించారని, అవమానకరరీతిలో డిప్యూటీ సిఎంను కూర్చోబెట్టారని ఆరోపణలు వచ్చినవి.

**ఇట్టి ఆరోపణలపై ఆలయ కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావును ప్రభాతవార్త వివరణ కోరగా...**

బ్రహోత్సవాల తొలిపూజలు పాల్గొన్న ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులకు ప్రోటోకాల్ నిబంధనలు ప్రకారమే నడుచుకున్నామని ఎటువంటి వివక్షకు గాని,అవమానకర పద్ధతిలో గాని ఆలయ సిబ్బంది ప్రవర్తించలేదని తెలియజేశారు.అదే విధంగా ఉపముఖ్యమంత్రికి ఆశీర్వచనం వద్ద కూర్చోవడానికి పీట వేయలేదని మా దృష్టికి వచ్చిన మాట వాస్తవేమనని అందులో నిజంలేదని అక్కడ ఆశీనులైన మంత్రివర్యులందరికి పీటలు ఏర్పాటు చేశామని అన్నారు.ఉప ముఖ్యమంత్రి ఆశీనులైనా పీట చిన్నస్థాయిలో ఉండటం వల్ల అటువంటి అనుమానం కలిగిందని అన్నారు.మంత్రి వర్యులు బయలుదేరు సమయంలో ఉపముఖ్యమంత్రి ఈవోనైనా తనతో ఏర్పాట్లు చాలా బాగా చేశారని, సంతోషం వ్యక్తం చేశారని తెలియజేశారు.



అందరిని గౌరవించే ఆచారం యాదగిరి గుట్టకు ఉంది.... ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీయాదాద్రి లక్ష్మీ నరసింహా బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు హాజరవ్వడం శుభపరిణామని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. అదే విధంగా దేవాలయంలో గంటన్నర పాటు కేటాయించి క్షుణ్ణంగా సమస్యలపై తెలుసుకొని ఆలయ అభివృద్దికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారని ఇట్టి పర్యటన సందర్భంలో ముఖ్యమంత్రి వెంట పాల్గొన్న మంత్రి వర్గంలో ఉప ముఖ్యమంత్రికి అవమానం జరిగిందని కొంతమంది నాయకులు పనిగట్టుకొని విమర్శలు చేయడం తగదని, ప్రతి ఒక్కరిని గౌరవించే సాంప్రదాయం యాదగిరి గుట్ట అధికారులకు ఉందని, అనవసరపు అర్ధరహితమైన విమర్శలను ఎవరు నమ్మవద్దని అన్నారు.సాక్షాత్తు రా ష్ట్ర ముఖ్యమంత్రి బ్రహోత్సవాలకు హాజరుకావడం జీర్ణించుకోలేని వ్యక్తులు చేసే ఆరోపణలకు విలువ ఉండదని అన్నారు.డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు కూడా కుర్చివేయడం జరిగిందని కాకపోతే అక్కడ ఏర్పాటు చేసిన కుర్చిల్లో ఆ కుర్చి చిన్నగా ఉండటం వలన అలా కనిపించిందని, మంత్రులు ముందుగా కూర్చోవడం వలన చివరగా ఏర్పాటు చేసిన పీటపై ఉప ముఖ్యమంత్రి కూర్చున్నారే తప్ప ఇందులో ఎటువంటి అవమానకరమైన సంఘటన చోటు చేసుకోలేదని అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటుపై వినతి



మఠంపల్లి మార్చి 11 ప్రభాతవార్త

ఇటీవల ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో సోమవారం మండలకేంద్రంలోని మండల సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయవద్దని, బయోమెట్రిక్, మరియు వేసవి సెలవులు ఇవ్వా లని మంగళవారం జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. అధికారులకు విన్నవించుకునేందుకు తమకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం ఐసిడిఎస్ సిడిపివోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఆర్.నీలాభాయి, కార్యదర్శి సిహెచ్.మనీ షా, లింగమ్మ, పుష్పాంజలి, పుష్పవతి వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# సీఎం యాదాద్రి టూర్‌లో ప్రోటోకాల్ వివాదం

## పోలీసులకు వర్సెస్ కాంగ్రెస్ నాయకులకు తీవ్ర వాగ్వివాదం

గుండాల/భువనగిరి ప్రభాతవార్త: సీఎం యాదాద్రి టూర్‌లో ప్రోటోకాల్ వివాదం పోలీసులకు వర్సెస్ కాంగ్రెస్ నాయకులకు జరిగింది. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి టూర్ ప్రోగ్రాంలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో హాజురయ్యేందుకు తమ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి టూర్ ప్రోగ్రాంలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో హాజరయ్యేందుకు తమపేర్లు ఉన్న ఆలయం లోపలికి అనుమతించడం లేదని కాంగ్రెస్ నాయకులు కొంత సేపు నిరసన వ్యక్తం చేశారు. సీఎం జిందాబాద్, పోలీస్ జులూమ్ నశించాలని నినాదాలు చేశారు. ఈ ఆందోళ న కార్యక్రమాన్ని కవర్ చేయడానికి మీడియా చేరుకుంటున్న విషయాన్ని గమనించి పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులతో చర్యలు జరిపి శాంతిప చేశారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం రేవంత్ రెడ్డి దంపతులు యాదాద్రి చేరుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు సీఎం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, అమ్మవారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ ఉన్నారు. రేవంత్ రెడ్డి సీఎం హోదాలో తొలిసారిగా యాదగిరిగుట్ట రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కేంద్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చట్టబద్ధత చేయాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండికత్తి లింగన్న డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో మాదిక హక్కులదండోరా నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మాదిగల సంక్షేమంకోసం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12లక్షల దళిత బంధు అందించాలన్నారు. వివోఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతినెల రూ.20వేలు వేతనం చెల్లించాలని డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఇంఛార్జ్ మచ్చ శ్రీనివాస్, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాపోలు వెంకటేశ్వర్లు, నాయకులు అవిరెండ్ల గురవయ్య, మాతంగి భిక్షం, ఇంజమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం దరకాస్తుల స్వీకరణ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలి : బిజెపి

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకంలో అర్హులైన పేదలందరికీ ఇవ్వకుండా నూటికి 25 శాతం మాత్రమే వెరిఫికేషన్ చేసి మిగతా లబ్దిదారులకు విద్యుత్ బిల్లులు రావడం ఏమిటని, తక్షణం రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గృహజ్యోతి పథకం కింద విద్యుత్ బిల్లులు వచ్చిన వారు తిరిగి దరఖాస్తులు చేసుకుంటున్న తీరును బిజెపి ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. వరుస సెలవులు రావడంతో అధికారులు అందుబాటులో లేకపోవడంతో పెద్ద సంఖ్యలో లబ్దిదారులు దరఖాస్తులు తీసుకుని వచ్చారు. రోజుకు 20 నుంచి 30 దరఖాస్తులను స్వీకరిస్తామని అధికారులు చెప్పడం సరికాదన్నారు. ఎంత మంది వస్తే అంత మంది నుంచి దరఖాస్తులను స్వీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా దరఖాస్తుల స్వీకరణ బాధ్యత అప్పగించాలని, లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అనంతరం ఎంపిడిఓకు



వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్, వంగరి రఘు, నందగిరి జగత్‌కుమార్, సంపతి సుధాకర్‌రెడ్డి, ఏలె అశోక్, వంటల గణేష్, రాపర్తి ప్రదీప్, ఉప్కాగుల గిరి, కొగూరి శ్రావణ్, గూడూరి మంజునాథ్‌రెడ్డి, సుర్వి జంగయ్య, రాపర్తి నవనీత్, అజయ్ తదితరులున్నారు.

# ఎండిన పంటలకు పరిహారం కోసం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

**చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త**



భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిపోయిన పంటలకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర ్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తీవ్ర వర్షాబావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు ఈ విషయంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, చీరిక అలివేలు, బండారు నర్సింహా, ఎండి.పాషా, శ్రీనివాస్‌రెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, ఎండి.పాషా, కె.శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, బాలనర్సింహా తదితరులున్నారు.

# కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాలి : సిపిఎం



**బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త**

ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాలని సుప్రీం కోర్టు ఆదేశాలను ఎస్‌బిఐ పాటించాలని సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీరు ్ప చెబుతూ ఆ బాండ్లకు సంబంధించిన వివరాలు అన్నింటిని మార్చి ఆరు లోగా ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు వారాల గడువు ముగిసిందని తెలిపారు. ఈ వివరాలను వెల్లడించడానికి బదులు మరో నాలుగు నెలల సమయం కావాలని ఎస్‌బిఐ కోర్టును ఆశ్రయించిందన్నారు. వెంటనే సుప్రీం కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఎస్‌బిఐ చైర్మన్‌పై చర్య తీసుకోవాలని, ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలన్నారు. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా గోప్యంగా ఉంచడం వల్ల కార్పోరేట్ల ప్రయోజనాలు కాపాడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్‌రెడ్డి, వెంకటేశం, బండారు శ్రీరాములు, కొండమ్మ తదితరులున్నారు.

# కేసిఆర్‌ను కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి



**బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం మరింత పాటుపడాలని మాజీ సిఎం కేసిఆర్ తనను కోరినట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**ః ఎమ్ఎన్అర్ పౌండేషన్ చైర్మన్ నరేందర్‌రెడ్డి**

**హాలియా, ప్రభాతవార్త. మార్చి ll:** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్ఎన్అర్ పౌండేషన్ చైర్మన్ మందా నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం అనుములమండలం కొత్తపల్లిలోని జెడ్‌ప హెచ్ఎస్, హాలియా ఎమ్అర్సీ, బీసీ బాలికల గురుకుల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్టును పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లా డుతూ వార్షిక పరీక్షలు దగ్గరలో ఉన్నందు ప్రణాళిక బద్దంగా చదవా లని, వార్షిక పరీక్షలు అంటే భయంతో కాకుండా బాధ్యతత రాయా లన్నారు. అదే విధంగా అనుములమండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు కుంచనపల్లి గోపి, కత్తుల నర్సింహాల సలహాకారంతో విద్యార్థకలు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు



పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, ఇండ్ల రాజేష్, పరమేష్, చింతల వెంకటేశ్వర్లు, హేమలత, రామకృష్ణ, సూర్యకాంతం, జ్యోతి, దాస వెంక్న, అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, యాదగిరి, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:**

హాలియా మున్సిపాలిటీని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు డీఈఈ, ఎన్‌సీఎమ్ పౌండేషన్ చైర్మన్ నల్లగొండ అంజ నేయులు పరీక్ష ప్యాడ్లు , పెన్నులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్య క్రమంలో నల్లగొండ సుధాకర్, గోపిశెట్టి నర్సింహా, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్, అంజయ్య, అనిల్, శివ, మణికంత, నర్సింహా, ధనుష్, దేవేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కోట్ల మధు, రాజేష్, కరెడ్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE**
**V ADDL. JUNIOR CIVIL JUDGE**
**RANGAREDDY DISTRICT**
**AT L.B.NAGAR**
**I.A.NO. 59 OF 2024**
**IN**
**O.S.NO. 291 of 2021**

Between:
P. Sanjeeva Reddy
Rep.by its AGPA Holder Sardar Santhok Singh ...Petitioner/Plaintiff
**And**
Ganji Chandra Sekhar and Others ...Respondent/Defendant

To,
**2.** Erra Ramana W/o Erra Krishna Goud, Aged about 39 years, occ: Business, R/o H.No. 13-58, Ganesh nagar, Konda Ramalayam, Devarakonda Village and Mandal, Nalgonda District-508248.

Please take notice that the above suit is filed for Perpetual Injunction and to Declare The Registered Sale Agreement-Cum-General Power Of Attorney with Possession Dt. 17-8- 2020 Vide Doc.No. 4882/2020 and Sale Deed Vide Doc. No.693/2021 Dt. 11-1-2021 are Null And Void and not binding on the Plaintiff. The Hon'ble Court permitted the plaintiff to take out notice by way of paper publication on the Defendant No. 2. The said O.S. stand posted to 22-3-2024 for your appearance. Please make it convenient to attend before the Hon'ble Court at **10-30AM on 22-3-2024** by person or through an advocate failing which the matter will be decided in your absence.

**//By order of the Court//**
**Sd/- M/s B. MOHAN & ASSOCIATES**
**ADVOCATES**
Office:-MIG-59, Nandanavanam Colony, Bathkammakunta, BaghAmberpet, Hyderabad-13
Cell# 9948077678


# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజలకు అందుబాటులోకి మెరుగైన వైద్యసేవలు**

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కట్టంగూర్, మార్చి 11,ప్రభాతవార్త**

ప్రజా ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మండలస్థాయిలో వైద్య సేవలను అందించాలన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఆసుపత్రి భవనాలను నిర్మిస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రంలో వచ్చే రోగులకు సరిపడా వసతులు లేవని నూతన భవనాల నిర్మాణంతో రోగులకు, వైద్యసిబ్బందికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ఈ వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రికి మరింత ఆధునీకరించి ప్రజలకు,రోగులకు మెరుగైన సేవలను అందించేందుకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని క్లాస్1 కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కొండల్‌రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ లోకాసాని వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పెద్ది యాదగిరి, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, తహాశీల్దార్ గుగులోతు ప్రసాద్, మండల వైద్యాధికారిణి బి.శ్వేత,క్లాష్ 1 కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లుగౌడ్, వైద్యసిబ్బంది మేరి, జితేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, భాస్కర్,రామకృష్ణ, రమణ,వివిధ గ్రామాలనుంచి వచ్చిన పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెడికల్ షాపుల్లో డ్రగ్గ్ అధికారుల దాడులు

-రూ.33లక్షల మందులు స్వాధీనం

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

కోదాడ పట్టణంలోని డ్రగ్గ్ కంట్రోల్ డీజీ కమల్‌హాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు మెడికల్ షాపుల్లో అధికారులు ఏకకాలంలో సోమవారం దాడులు చేశారు. 9 మంది 4 బృందాలుగా ఏర్పడి మెడికల్ షాపులకు అనుసందంగా ఉన్నటువంటి గోదాములను ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసి వాటిలో మందులను నిల్వ ఉంచడం నేరమని వారన్నారు. దీనిపై తనిఖీలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన మందులను విచ్చలవిడిగా మెడికల్ షాపుల్లో లభ్యం అవుతుండడం దాడులకు ప్రధాన కారణమని అధికారులు చెబుతునానరు. ఇటీవల కోదాడ పరిసర ప్రాంతాల్లో మెడికల్ షాపుల్లో డ్రగ్గ్ మోతాదు అధికంగా ఉండే దగ్గు మందు సీసాలు, టాబ్‌లెట్స్‌ను ఆబ్కారి శాఖ, జిల్లా డ్రగ్స్ అదికారులు పట్టుకున్న నేపథ్యంలో దాడులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ దాడుల్లో సుమారు రూ.33లక్షలు విలువైన మందులను స్వాధనం చేసుకున్నట్లు తెలిపారు. నాలుగు ఏజెన్సీలు ఒక ఆసుపత్రిపై దాడులను నిర్వహించారు. ఈ దాడులలో డిప్యూటీ డైరెక్టర్ రాజవర్ధనాచారి, నల్లగొండ ఏడికే దాసు,



ఖమ్మం అసిస్టెంట్ డైరెక్టర్ జీ.ప్రసాద్, సూర్యాపేట జిల్లా డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ జీ.సురేందర్, నల్లగొండ జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సోమేశ్వర్, భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అశ్విన్, జనగామ జిల్లా డ్రగ్గ్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, హనుమకొండ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ జై.కిరణ్, ఖమ్మం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సీ.హెచ్.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## యూనిటైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల ప్రతిభ

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



యూనిటైడ్ కౌన్సిల్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ లెవల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో పట్టణంలోని జయ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల నండుడి జాతీయ స్థాయిలో 100లోపు 20 ర్యాంకులు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ జయ వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతి నుండి ఆల్ ఇండియా 15వ ర్యాంక్ కె.శ్రీచరణ్, 8వ తరగతి నుండి ఆల్ ఇండియా 50వ ర్యాంకు జి.లలితాదిత్య, 9వ తరగతి నుండి ఆల్ ఇండియా 37వ ర్యాంకు బి.అక్షయ్ కుమార్, 10వ తరగతి నుండి ఆల్ ఇండియా 49వ ర్యాంకు జి.లోకేష్, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, తోడ్పడిన తమ ఉపాధ్యాయ బృందాన్ని అభినందిచంఆరు. తమకు సహాయ సహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీప మల్లెల రాణి బ్రహ్మయ్య పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఎస్‌డిఎఫ్ నిధులు 8లక్షలతో మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలను కలిగింపజేయడం గ్రామాలను అభివృద్ధి పదంలో పయనింపజేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, నాయకులు వరప్రసాద్ రెడ్డి, బాషబోయిన భాస్కర్, వీరేపల్లి సుబ్బారావు, వెంకటాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మాట్లాడి ఫిర్యాదులు పరిశీలించిన ఎస్పీ

**ప్రభాతవార్త సూర్యాపేట:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 10 ఫిర్యాదు వచ్చినాయి. వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన ఆర్జీలను, జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నండుడి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ.. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.



## సాగర్ నీటిని విడుదల చేయాలి

*మునగాల ప్రభాతవార్త:*

సాగర్ నీటిని విడుదల చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నీటిని విడుదల చేసి చెరువు నింపాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రతరంగా ఉందన్నారు. భూగర్భ జలాలు వృద్ధి చెందాలంటే చెరువులను కుంటలను పూర్తిస్థాయిలో నింపి భూగర్భ జలాలు పడిపోకుండా చూడాలన్నారు.


## మినరల్ ఫండ్ నుండి సుమారు రూ.10లక్షలు మంజూరు

*అనంతగిరి ప్రభాతవార్త:*

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో మినరల్ ఫండ్ నుండి రూ.9,60,000 అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరయ్యాయి. దీనిలో భాగంగానే మండల కేంద్రంలో ప్రజల నీటి ఎద్దడిని తీర్చేందుకు సోమవారం బోరును వేయడం జరిగిందని మండల నాయకులు డేగ కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీసీ నాయకులు ఈదుల కృష్ణయ్య శ్రీను, అంతయ్య, కార్యదర్శి అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

*మునగాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని మునగాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు మాట్లాడుతూ.. గతంలో పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన కాజా మియా పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తార్ నిరంజన్ రెడ్డి, జాఫర్, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.





## పోలీస్‌స్టేషన్‌కు చేరిన పదవతరగతి ప్రశ్నాపత్రాల బండిల్స్

*నడిగూడెం మార్చి 11 ప్రభాతవార్త*



ఈనెల 18 నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న నేపథ్యంలో సెట్ 2 ప్రశ్నాపత్రాల బండెల్స్ సోమవారం నడిగూడెం పోలీస్ స్టేషన్‌కు చేరాయి. సెట్ 1 ప్రశ్నాపత్రాల బండిల్స్ ఈనెల 7న పోలీస్‌స్టేషన్‌కు చేరగా భద్రపర్చారు. సెట్ 2 ప్రశ్నాపత్రాలను కూడా చీఫ్ సూపరెంటెండెంట్‌లు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు స్టేషన్లో భద్రపర్చారు. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదవతరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. కార్యక్రమంలో చీఫ్ సూపరెంటెండెంట్ ధన విజయలక్ష్మి, శోభన్‌బాబు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలు పెంచాలి

*నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త :*

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. రోజుకు రూ.500ల నుండి రూ.600ల వరకు వేతనాలు చెల్లించాలన్నారు. చాలిచాలని వేతనాలతో ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నందున వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు వేగవంతం అయినందున వేతనాలను పెంచి కూలీల ఆర్థిక ఇబ్బందులను తీర్చాలన్నారు. యూనిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తుంటే రోజుకు రూ.100కు మించి కూలీ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాన్ని రూ.600లకు పెంచాలని, పనిదినాలను కూడా పెంచాలని కోరారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

*నడిగూడెం, మార్చి 11, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టినందున అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్ కోరారు. ఎంతో కాలంగా పేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థలాలను సైతం అర్హులకు పంపిణీ చేయాలన్నారు. గ్రామాల్లో ఎంతోమంది పేదలు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నందున ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

## అర్హత కలిగిన ప్రతి భవన నిర్మాన కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

*మునగాల ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భవన నిర్మాన కార్మిక కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగురోడి శ్రీనివాస్ రెడ్డి కార్మికులకు ప్రత్యేక కోటా కేటాయించాలని మునగాల మండల భవన నిర్మాణ కార్మిక నాయకులు కోల ఆంజనేయులు మీడియ ద్వారా తెలియజేశారు.

# కట్టంగూర్ సమగ్రాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



కట్టంగూర్,మార్చి 11, ప్రభాతవార్త

మండలకేంద్రమైన కట్టంగూర్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హైస్కూల్ సెంటర్‌నుంచి అంబటివాగు వెళ్లే దారిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ కట్టంగూర్ పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. ఈసందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకర బోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పెద్ది యాదగిరి, మాద లింగస్వామి, మాజీ ఎంపిటిసిలు మాద పద్మాయాదగిరి, ఐతగోని ఝాన్సీ నర్సింహగౌడ్, గట్టిగోర్ల సత్తయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మిట్టపల్లి శివ, చెరుకు సైదులు, సోమగాని రామకృష్ణ, గుండు ఉపేందర్, నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి,ముక్కాముల శేఖర్,బొడ్డుపల్లి సైదులు, యర్కల శశిధర్, ఐతగోని సైదులు,తంతెనపల్లి కిరణ్,కోమటి దశరథ,పోగుల రాజేందర్, దోరెపల్లి పద్మాయాదగిరి,మంగమ్మ పాల్గొన్నారు.

## అంతర్గ రోడ్ల నిర్మాణానికి కృషి

రూ.90లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, మార్చి 11,ప్రభాతవార్త** మండలవ్యాప్తంగా అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేయనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెల్లడించారు. సోమవారం ఆయన మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో రూ.90లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు.ఈసందర్భంగా మండలంలోని అయిటిపాములలో రూ.25లక్షల వ్యయంతో యన్ఆర్ఈజిఎస్,ఎస్‌డిఎఫ్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ముత్యాలమ్మగూడెంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు, కట్టంగూర్‌లో రూ.10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లకు, ఈదులూరులో రూ.పది లక్షల, మునుకుంట్లలో రూ.10లక్షల, బొల్లేపల్లిలో రూ.10లక్షలు, పరడ, పందెనపల్లి, ఇస్మాయిల్‌పల్లిలలో ఐదేసి లక్షల చొప్పున నిర్మించనున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిని చేసి అగ్రగామిగా నిలుపుతానన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, పెద్ది యాదగిరి,గడుసు శంకర్‌రెడ్డి, గడుసు సుధీర్‌రెడ్డి, మిట్టపల్లి శివ, మర్రి రాజులతోపాటు ఆయా గ్రామాల ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

-ఉపాధి హామీ పథకంలో చేపట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పూర్తి చేయాలి

-మొక్కల రక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రభాతవార్త సూర్యాపేట:** వేసవి దృష్ట్యా నర్సరీలు, నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లతో కలిసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సంరద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఎంజిఎన్ఆర్ఈజీఎస్ క్రింద గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, సిసి డ్రైన్స్ అన్ని పనులు మార్చి మసాంతంనకు పూర్తి చేయాలని సూచించారు. ప్రజావాణి వివిధ భూ సమస్యలపై 25 దరఖాస్తులు అందాయని, అలాగే ఇతర శాఖల నుండి 16, మొత్తం 41 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని సాక్షిగా దళితునికి అవమానమా....

నార్కట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బిట్టి విక్రమార్క రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే యాదాద్రీశుని సాక్షిగా అవమానం జరగడం చాలా విచారకరమని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. సోమవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ఉపముఖ్యమంత్రి అయిన బట్టి విక్రమార్కను యాదాద్రి గుట్టపైన ఆలయ అధి కారులు గానీ సిఎంఓ నుండి పంపించిన ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి దంపతుల ప్రక్కనే కూర్చోబెట్టాలి కానీ ఈ నిబంధనలను పక్కనపెట్టిన ఆలయ అధికారులు రెడ్లు అయినటువంటి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమర్‌రెడ్డిలను పైన కూర్చోబెట్టి దళితులను ప్రత్యేకించి మాలలను అవమానించారని, కాంగ్రెస్ పార్ట దనికి దళితులకు క్షమాపణ చెప్పాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితుల పట్ల అమితమైన ప్రేమ ఉన్నట్లు ప్రకటన చేస్తున్నాడని ఈ సన్నివేశాన్ని చూసిన ముఖ్యమంత్రి తన తీరును మార్చుకోవాలని పరమేశ్ కోరారు.



## ధరణి దరఖాస్తుల పరిశీలన మరో వారం పెంపు

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో ప్రభుత్వం ఈనెల 1 నుండి 9 వరకు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టడంతో అట్టి దరఖాస్తుల పరిశీలన మరోసారి స్పెషల్ డ్రైవ్ తేదీ 11 నుండి 17వ తేదీ వరకు ప్రభుత్వం పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలన చేయాలని, ఆర్‌డిఓ, మండల తహసిల్దార్‌లను కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

## ఫణిగిరి మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్దుతాం

-ఎమ్మెల్యే మందుల సామేలు



**ప్రభాతవార్త సూర్యాపేట:** దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిర మ్యూజియంను అందిస్తామని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం ఫణిగిరి గుట్ట వద్ద స్థల ప్రదర్శన శాల ప్రారంభోత్సవం, గుట్టపై బౌద్ధ స్తూపాల తవ్వకాల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యార్, వారసత్వ శాఖ సంచాలకులు భారతీ హోళికేళి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ్ అయ్యర్, ఆర్కాలజీ శాఖ డిడి నారాయణ, మ్యూజియమ్స్ డిడి నాగరాజు, ఏడి మల్లు నాయక్, నర్సింగ్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో శోభా రాణి, ఆర్కిటెక్ ఇసాక్, కాన్సెల్టెంట్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ హరిచందన



**చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హరిచందన అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ పదోతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన భవిష్యత్ ప్రాణళిక పుస్తకాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. పదో తరగతి తర్వాత అందుబాటులో ఉన్న అవకాశాలపై ఈ పుస్తకాన్ని ప్రత్యేకంగా రూపొందించిన హరికృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరుగుమధు, ఎల్లాచారి, గిరి, పవన్, నరేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 11 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాలొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపి ఎన్నికల అనంతరం నామమాత్రం కానున్న బిఆర్ఎస్

...నాడు బిఆర్ఎస్ చేసిన పాపాలు నేడు శాపాలుగా మారనున్నాయి

...టిడిపి నేత ఐలయ్య యాదవ్

చండూరు,11మార్చి,(ప్రభాతవార్త):

పార్లమెంటు ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ నామమాత్రంగా నిలిచిపోతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. చండూరు టిడిపి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. అబద్దం,మోసపు పునాదులమీద నిలిచిన బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయిన మూడు నెలలకే పెద్ద ఎత్తున ఇతర పార్టీలకు వలసలు వెళుతున్నారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం పడి పోవాలని కెసిఆర్ కుటుంబం ప్రయత్నిస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాంగ్రెస్‌ను కాపాడే అవకాశం ఉందని,ఎంపి ఎన్నికల తరువాత బిఆర్ఎస్ మెజార్టీ ఎమ్మెల్యే లంతా కాంగ్రెస్‌లో చేరుతారని పేర్కొన్నారు.టిడిపి అధికారం కోల్పోయి 20 సంవత్సరాలు అవుతున్నా తెలంగాణలో పటిష్టమైన క్యాడరింగ్ ఉందని, బిఆర్ఎస్ అధికారం కోల్పోయిన మూడు నెలలకే మునిగిపోతుందని జోస్యం చెప్పారు.పేద వర్గాల వేదికైన టిడిపిని తెలంగాణలో లేకుండా చేయాలని కెసిఆర్ కుట్ర చేసి టిడిపి ఎమ్మెల్యేలను చేర్చు కుంటున్నారని, టిడిఎల్‌పిని టిఆర్ఎస్‌లో విలీనం చేసుకుంటున్నారని విమర్శించారు.నాడు



చేసిన పాపాలు నేడు శాపాలుగా మారి బిఆర్ఎస్ కొద్ది రోజుల్లో కనుమరుగు కానుందని అన్నారు.నేడు కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నించే అర్హతలేదన్నారు.ఈ సమావేశంలో పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య, దోమల వెంకన్న, మోగుదాల పార్వతమ్మ,రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు పుప్పాల యాదయ్య, మంగి మహేష్,తోకల యాదయ్య, సీనియర్ నాయకులు బోడ భిక్షం,తదితరులు ఉన్నారు.




## తెలంగాణ రాష్ట్ర సర్వోదయ నూతన కమిటి ఎన్నిక

చందంపేట,11మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర సర్వోదయ భూదాన్ నూతన కమిటి ఏర్పాటు సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూనేరేడుగొమ్ము మండలానికి సంబందించిన ఈ కమిటిలో సభ్యులను ఎన్నుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వోదయ జిల్లా కమిటి అధ్యక్షుడు రమావత్ సోమ్లా, ఉపాధ్యక్షుడు ఆరేకంటి రాములు,రాత్లావత్ కమిలి, ప్రధాన కార్యదర్శిగా ముక్కమల్ల చిన్న బాలయ్య,కార్యదర్శిగా అమరా చందు వెంక టేశ్వర్లు, కోశాధికారిగా బాణావత్ భరత్,సహ కార్యదర్శులుగా ఎస్‌కె బషీర్, కాకునూరి రవి,ప్రతినిధిగా వర్య దశరథ, కార్యవర్గ సభ్యులుగా రాత్రవత్తు అంజి,రమావత్ చందర్ సింగ్,చాట్ల దామోదర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ మాట్లాడుతూ సర్వోదయ మండల,రాష్ట్రానికి సంబందించిన వివిధ వర్గాలకు చెందిన భూదాన్ భూములు రాష్ట్రంలో 17లక్షల 9వేల ఎకరాలు ఉన్నాయని తెలిపారు. కొందరు భూస్వాములు,రాజకీయ నాయకులు భూమిని భూదానం ఇచ్చినట్లే ఇచ్చి వారు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కమిటి ద్వారా భూదాన్ భూములు ఉన్న ప్రతి ఒక్కరికీ అందించే విదంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్‌తోపాటు జిల్లాలోని వివిధ మండలాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

చండూరు రూరల్,11మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని చామలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఐసిడిఎస్ ఆధ్వర్యంలో పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ సంప్రదాయ స్థానిక ఆహార పద్ధతులపై అవగాహన కల్పించారు.అదేవిదంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన పోషకాహారం,ఆరోగ్యం, వైద్యం గురించి వివరించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు పుట్టినప్పటినుండి ఆహారంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రక్తహీనతతో వారికి పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ,డాక్టర్ దయానంద్, సరోజ, అంగన్వాడీ టీచర్లు ఎం.రజని ,హైమవతి, ఏఎన్ఎం లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు కారింగు ఆంజనేయులు,సికిందర్,తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

మర్రిగూడ, మార్చి 11, (ప్రభాతవార్త):-



సోమవారం రోజున ఉదయం 11.00 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో వచ్చినటువంటి కళ్యాణ లక్ష్మి చెక్కులను మర్రిగూడ ఎమ్.ఆర్.వో శ్రీనివాసులు అట్టి గ్రామంలోని లబ్దిదారులకు 1,00116 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యరగండ్లపల్లి గ్రామ సెక్రటరీ పద్మ మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ కాలవరం అశోక్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బీజేపి జిల్లా ఉపాధ్యక్షుడిగా దర్శనం వేణు కుమార్

మునుగోడు, మార్చి 11, (ప్రభాతవార్త):-



నల్లగొండ జిల్లా, మునుగోడు మండల పరిధిలోని గూడపూర్ గ్రామానికి చెందిన దర్శనం వేణు కుమార్ బాల్యంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా విద్యార్థి దశలో ఏబివిపి కార్యకర్తగా, గూడపూర్ బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడిగా మండల కార్యవర్గ సభ్యుడిగా మండల ఉపాధ్యక్షుడిగా మండల ప్రధాన కార్యదర్శిగా అనంతరం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్గా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, బీజేవైఎం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు బిజెపి జిల్లా కార్యదర్శిగా ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షుడిగా సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు నిరంతరం పాటు పడతానని, నన్ను నియమించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపిని గెలిపించి తెలంగాణను అభివృద్ధి చేసుకుందాం

...మాదగోని నాగార్జున

చండూరు,11మార్చి,(ప్రభాతవార్త):



దేశవ్యాప్తంగా 2024 సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున కోరారు. కేంద్రంలో మరోసారి నరేంద్రమోడి సర్కార్ కొలువుతీరనున్న నేపథ్యంలో అడ్డగోలు హామీలతో,పనికి రాని పథకాలను అమలు చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి తెలంగాణ నుండి అత్యధిక లోక్‌సభ స్థానాలు భాజపాకు ఇస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.భువనగిరి నుండి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొరిమి ఓంకారం

చండూరురూరల్11మార్చి,(ప్రభాతవార్త):



చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరిమి ఓంకారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ఓంకారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిదంగా తన ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,చండూరు మున్సిపాలిటీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికోసం పని చేస్తానని అన్నారు.

## ఎస్‌బిఐ బాండ్ల వివరాలను ఎన్నికల కమీషన్‌కు ఇవ్వాలి

-సిపిఎం నేతలు

**నల్లగొండ అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త:-** సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో ఎస్‌బిఐ విఫలం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిలు విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్లాక్ టవర్ ఎస్‌బిఐ బ్యాంక్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని దీని ద్వారా వేల కోట్ల రూపాయలు బిజెపి ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని వీటిని వెంటనే ఎన్నికల కమిషన్ బహిర్గతం చేయాలని ఎస్‌బిఐ వెంటనే ఈ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికి ఈ ఎలక్ట్రాన్లు బాండ్ల వివరాలు తెలవాల్సిన మరియు అందులో నైతికతను ప్రజలు అర్థం చేసుకుంటారని దీని ద్వారా బిజెపి నిజాయితీ ప్రజలకు బట్టబయలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి పవళింపు సేవా కార్యక్రమం

**హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 11 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీసంతాన కామేశ్వరిదేవి సమేత శ్రీశంభులింగేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు, ఆలయ అర్చకులు సుదగాని రాములు, దీవెల వెంకన్న, బాలెబోయిన అంజయ్య, గంగయ్య, పొదిల ఏడుకొండలు, విజయశేఖరాచారి, పార్దనబోయిన మట్టపల్లి, దేవాలయ కమిటి సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# చెర్వుగట్టులో అమావాస్య రోజు సౌకర్యాలు కల్పించడంలో విఫలం

*నార్కట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త*

తెలంగాణలోనే రెండవ అతిపెద్ద శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతినెల అమావాస్య రోజున భక్తులు లక్షకు పైగా వస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో మాత్రం ప్రభుత్వం అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ ఆరోపించారు. ఆలయానికి భక్తుల నుండి ఆదాయం వస్తున్నా వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అభివృద్ధి శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు కోసం అన్న ప్రభుత్వం ఎక్కడా కూడా కనబడడం లేదన్నారు. లక్షల మంది భక్తులు వస్తున్నా కనీస అవసరాలైన త్రాగు నీరు, మూత్రశాలలు, స్నానాలకు సరైన వసతులు లేకపోవడమే కాకుండా గుండంలో మరియు బాత్రూ ంలలో నీటిని ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ఆరోపించారు. శివరాత్రి, రొండో శనివారం, ఆదివారం అమావాస్య కలిసి రావడంతో తండోపతండాలుగా కదిలివచ్చిన భక్తుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించకపోగా కనీసం గుండంలో నీరుకూడా మార్చకుండా అవే అపరిశుభ్రమైన నీటిని ఉంచారని, దీనితో వివిధ రకాలైన అంటువ్యాధులు ప్రబలే అవకాశముందని ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. అంత పెద్దక్షేత్రానికి కేవలం 20 టాయిలెట్లు ఉండడం, అందులోనూ నీటిసరఫరా సరిగా లేకపోవడంతో భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యారనీ, ఇప్పటికైనా అధికారులు స్పందించి వచ్చే అమావాస్య వరకు తీవ్రమైన ఎండల కారణంగా భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు టాయిలెట్ల సంఖ్యను పెంచే దిశగా ప్రణాళిక చేపట్టాలని కోరారు. నీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు వహించి , చలువ పందిళ్ళు వేయించాలని కోరారు. అంతే కాకుండా యాదగిరిగుట్టలో పూజా కార్యక్రమాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను దైవ సాక్షిగా కింద కూర్చోబెట్టి ఘోరంగా అవమానించడం అమానుషమని మొత్తం దళిత జాతిని అవమానించడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలి

తెవ్యకాసం రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో గల 132 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించి, వెంటనే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 132 సర్వే నెంబర్‌లోని తొమ్మిదెకరాల భూమిని డేరాబాబా ఆక్రమించుకున్న నేపథ్యంలో వ్యకాసం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య ఆధ్వర్యంలో రైతులు, పేదలందరూ సంఘటితమై పోరాటం, ఆందోళనలు నిర్వహించి ఆ భూమిలో ఎర్రజెండాలు నాటడంతో డేరాబాబా నుండి ఆ భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకుందని గుర్తుచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే ఆభూమి ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. నిరుపేదల ఇళ్ళ స్థలాల కోసం ఈ భూమిని పంపిణీ చేయాలని గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వ



ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద రూ. 5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అరూరి శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ్మా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు అరూరి శంభయ్యా, నెల్లికంటి నర్సింహ్మా, పంది నరేష్, నాతి కిరణ్, మెట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకై సహకరించాలి

నార్కట్‌పల్లి సిఐ -మహేశ్



**నార్కట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త** శాంతిభద్రతల పరిరక్షణకై ప్రతి ఒక్కరూ సహకరించాలని నార్కట్‌పల్లి సిఐ మహేశ్ పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలతో పాటు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం నార్కట్‌పల్లి పోలిస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పీస్ కమిటి మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎవరూ కూడా ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా ( సోషల్ మీడియా వంటి మాధ్యమాలలో) కానీ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. అదే విధంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అసాంఘీక సంఘటనలు కార్యకలాపాలు జరిగినా ఇబ్బందులు కలిగినా నార్కట్‌పల్లి ఎస్ఐకి కానీ నేరుగా తనకే కానీ తెలియచేయాలని కోరారు. ఇప్పటికే మండలమంతటా శాంతి భద్రలకు ప్రమాదం కలుగకుండా రౌడీషీటర్లను మందలించినట్లు ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని, ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో నే మండల వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడుతున్నామని, మండలంలోని వివిధ పార్టీల నాయకులు, పలు సంఘాల ప్రతినిధులు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు.

# రైతుకు రుణ పరిమితి పెంచాలి

*నార్కట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త*

రైతు సమస్యల పట్ల రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి రైతుకు వెన్నుదన్నుగా నిలవాలని నార్కట్‌పల్లి మండల రైతు సంఘం నాయకులు ఉ ంఢ్ర లింగారెడ్డి, ఎంపిటిసి బాగ్యమ్మ విజ్ఞప్తి చేశారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు చెప్పిన మాదిరిగా రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకు అధికారులు సహకరించక పోగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎకరానికి రూ.50 వేల చొప్పున ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రైతు పాస్‌పుస్తకంపై పంట రుణాలు ఇవ్వగా తాజాగా ఆ పరిమితి తగ్గించి ఎకరాని రూ.40 వేలు మాత్రమే ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు అధికారులను ఇదేమిటని ప్రశ్నించగా ఆర్‌బిఐ నిబంధనలు మారాయని చెప్పడం హాస్యాస్పదంగాఉందన్నారు. ఇందుకు భిన్నంగా కెనరా బ్యాంకులో గతంలో మాదిరిగా ఎకరానికి రూ.50 వేల రూపాయలు రుణం ఇస్తున్నారని, మిగతా బ్యాంకులు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెట్టుబడులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌బిఐ తో చర్చించి ప్రతి రైతుకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా రైతు పాస్ బుక్కుపై ఎకరానికి రూ. లక్ష రూపాయలు ఇచ్చే విధంగా నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, లేకపోతే రైతులు వ్యవసాయానికి దూరమయ్యే ప్రమాదముందని ఆయన పర్కొన్నారు.






## దశలవారీగా అభివృద్ధి పనులు

*చిట్యాల, మార్చి 11, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీని దశలవారీగా అభివృద్ధి చేపడతామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సి పాలిటీ సంబంధించిన ఆటో, ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్‌ను మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, కోనేటి కృష్ణ, జిట్ట పద్మబొందయ్య, రేముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, మారగోని ఆంజనేయులు, గుడిపాటి లక్ష్మినరసింహ, ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, రెముడాల మధు, సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేతేపల్లి మండలంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటన

*కేతేపల్లి,మార్చి 11, ప్రభాతవార్త:*

నేడు కేతేపల్లి మండలంలో ఉదయం 10 గంటల నుండి పలు గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపనలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రానున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఇనుపాముల, చెర్కుపల్లి, ఉప్పలపహాడ్, చీకటిగూడెం, కేతేపల్లి, కొర్లపాడ్, గుడివాడ గ్రామాలలో సిసి రోడ్లకు ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## బిజెపి మండల అద్యక్షుడిగా దుర్గయ్య ఎన్నిక

*రామన్నపేట, మార్చి11 ప్రభాతవార్త*



రామన్నపేట మండల అద్యక్షుడిగా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పల్లపు దుర్గయ్యను ఎన్నుకెఉన్నట్లు పార్టీ జిల్లా అద్యక్షులు పాశం భాస్కర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందంఇచారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అద్యక్షునిగా భాద్యతలు అప్పగించినందుకు జిల్లా అద్యక్షులు పాశం భాస్కర్‌కు, పార్టీజిల్లా నాయకులకు ప్రత్యేక కృతజతలు తెలిపారు.

## ముద్ద శంభులింగేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



**నార్కట్‌పల్లి, మార్చి 11 ప్రభాతవార్త** మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలోని అతి పురాతనమైన ముద్ద శంభులింగేశ్వర స్వామి ఆలయాని ౹ సోమవారం నాగార్జున సాగర్ మున్సిపల్ చైర్మన్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ కమిటి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:- ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో భాగంగా ఈ వారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు, ఉద్యోగ, ఉపాధి, భూముల సమస్యలు తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. ఫిర్యాదుల సరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఇందుకుగాను ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని మరియు ఇతరులకు కూడా ఈ పథకం గురించి తెలియజేసి వారు లబ్ధి పొందే విధంగా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల డేటాను తక్షణమే సమర్పించాలని అన్నారు. టిఎస్ఐపాస్.డిఐపిసి కింద వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. టీఎస్ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా శాఖలు సకాలంలో పరిశీలించి అనుమతులు ఇస్తుండగా నిర్దేశించిన సమయంలో అమ్మట్లు ఇవ్వడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని కోరారు. డిఐపిసి కింద ఎస్.సి.ఎస్.టి యూనిట్లకు సుమారు 56 దరఖాస్తులు రాగా వాటన్నిటిని పరిశీలించి సిద్ధంగా ఉంచడం జరిగిందని, రవాణా శాఖ అనుమతి వచ్చిన తర్వాత వాటికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓడి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

## జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఈ రోజు నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ గారి ఆధ్వర్యంలో వివిధ మత పెద్దలతో నల్లగొండలోని సపూర గార్డెన్ ఫంక్షన్ హాల్లో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని వారు తెలియజేశారు. మన భారత దేశం బిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది అని తెలిపారు. పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. అన్ని కులాల మతాల పండగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తెలిపారు. మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలి అని తెలిపారు. శాంతి భద్రతలు అదుపులో వుంటేనే అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. ముఖ్యంగా మత సామరస్యానికి ప్రతీకగా నల్లగొండ జిల్లా వుందని తెలిపారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని అలాంటివి ఏమైనా వస్తే వెంటనే 100కు ఫోన్ చేసి తెలిపినచో వెంటనే సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. ముస్లిం సోదరీ సోదరులకు పవిత్రమైన మాసం రంజాన్ మాసంలో మసీదు వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతాం నమాజ్ టైంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాఫిక్ సీఐకి ఆదేశాలు జారీ చేశారు. మసీదుల వద్ద ఎలాంటి ట్రాఫిక్ ఆంక్షలు ఉండవని ముస్లిం సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎస్బి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## పోలీస్ గ్రీవెన్స్‌లో జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైన చట్టవ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినముగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఫణిగిరి మ్యూజియంను అద్భుతంగా తీర్చి దిద్దుతాం

## అద్భుతమైన బౌద్ధ సంపదకు నిలయం ఫణిగిరి బౌద్ధ క్షేత్రం

## బౌద్ధ జ్ఞానానికి, విధానముకు శిల్పాలే నిదర్శనం

## ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం, మార్చి 11, ప్రభాతవార్త:-

దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి మ్యూజియంను అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం ఫణిగిరి గుట్ట వద్ద స్థల ప్రదర్శనశాల ప్రారంభోత్సవం మరియు గుట్టపై బౌద్ధ స్థూపాల త్వకాల సనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యార్, వారసత్వ శాఖ సంచాలకులు భారతీ హోళికేరి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుతో కలసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం తరువాత మొదటిసారి ఫణిగిర మ్యూజియంను చేపట్టిన రాష్ట్రంలో 14 మ్యూజియంలు ఉన్నారయని అన్నారు. ఈ ప్రభుత్వం పురాతన బైర్ద వస్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. గుట్టపై 83 ఎకరాలకు పైగా ఉన్న బైర్ద స్తూపం ఆవరణలో వివిధ కలల స్థూపాల తవ్వకాల పనులు చేపట్టుటకు శంకుస్థాపన చేసామని అన్నారు. ఇట్టి పనులకు రూ.43 లక్షలు చెల్లించనున్నట్లు పనులను 90 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఫణిగిరిలో 1941 నుండి 1944 సంవత్సరం వరకు 12 సార్లు పురాతన శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు జరిగాయని తెలిపారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామ అయ్యర్ మాట్లాడుతూ బౌద్ధ సంపదకు ప్రభుత్వ ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ముందుగా తవ్వకాలలో గల 9 బౌద్ధ పురాతన స్థూపాలు ఇటీవల కాలంలో న్యూయార్క్‌లోని మెట్రో పాలిటియన్, అమెరికా, దక్షిన కొరియాలో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కాలజీ శాఖ డి.డి. నారాయణ, మ్యూజియమ్స్ డి.డి. నాగరాజు, ఏ.డి. మల్లు నాయక్ మరియు పాల్గొన్నారు.



# జీరో బిల్లు...అర్హుల కళ్ళల్లో వెలుగు!

**8,548 మందికి జీరో బిల్లుల అందజేత**

**జీరో బిల్లు రాకుంటే మళ్ళీ దరఖాస్తు చేయాలి**

**గృహజ్యోతి లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ**

చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. గృహజ్యోతి పథకానికి సైతం పట్టాలెక్కించింది. ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల లోపు విద్యుత్ ఉచితంగా ఇస్తోంది. దీంతో పేదలకు కరెంట్ భారం తగ్గిస్తోంది. జీరో బిల్లులు అందజేస్తోంది. ఈ పథకం అమలుపై ప్రజల నుంచి వ్యక్తమవుతున్న హర్షంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అందిస్తామని చెప్పిన విషయం విధితమే. ఇందుకు సంబంధించి డిసెంబర్, జనవరి నెలలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించారు. చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో 16,342 ఫుడ్ సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులన్నారు. దరఖాస్తు చేసినా జీరో బిల్లు రాకపోతే ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి మళ్ళీ దరఖాస్తు సమర్పించాలి. వారికి కూడా ప్రభుత్వం గృహజ్యోతి వర్తింపజేస్తోందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు విద్యుత్ సిబ్బంది 8,548 మందికి జీరో బిల్లులు జారీ చేశారు. ఉచిత విద్యుత్తుకు అవకాశం వచ్చిన వారు సంతోషం వ్యక్తం చేయగా, మిగతావారు తమకు ఎప్పుడొస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఉచిత విద్యుత్‌కు అర్హత సాధించిన వారు ఇక నుండి నెలకు 200 యూనిట్ల లోపు వరకు వినియోగించుకునే వెసులుబాటు కల్పించింది. 200 యూనిట్ల దాటిన వారు యధావిధిగా బిల్లులు చెల్లించాల్సిన ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.

### గృహజ్యోతి రూ. 847 మిగిలాయి....

**నక్కెర్తి శ్రీలత, గుండ్రాంపల్లి**



మాకు ఫిబ్రవరి నెలకు 847 విద్యుత్ బిల్లు వచ్చింది. గృహజ్యోతి పథకం అమలు చేయడంతో 200 యూనిట్ల లోపు ఉండటంతో జీరో బిల్లు వచ్చింది. అధికారులు బిల్లు చేతిలో పెట్టి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని చెప్పగానే ఆనందం కలిగింది. దీంతో కొంత ఆర్థిక భారం తప్పింది. ఈ పథకం పేదలకు ఎంతో ఆసరాగా ఉంటుంది. మిగిలిన డబ్బులు ఇతర అవసరాలకు వాడుకుంటాం.

### పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు

**కొండ మహేశ్వరి, చిన్నకాపర్తి**



కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో నెల నెలా కొంత ఆర్థిక భారం తగ్గుతుంది. మాకు నెలకు రూ. 300 వరకు వచ్చేది. ఈ పథకం అమలులో ఏడాదికి సుమారు 4వేల వరకు ఆదా అవుతుంది. ఉచిత విద్యుత్ అందజేయాలన్న పథకం మంచిది. రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరగనుంది. కరెంటు వాడకం కూడా చాలా తగ్గుతుందని అనుకుంటున్నాను.

### అద్దె ఇల్లుకు కూడా... ఇవ్వడం సంతోషం

**బోగ మహేష్, చిన్నకాపర్తి**



మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఓ అద్దెఇంట్లో ఉంటున్నాం. మా సర్వీసుకు 139 యూనిట్లకు గాను రూ. 563 బిల్లు వచ్చింది. ఈసారి గృహజ్యోతి పథకం అమలు చేయడంతో 200 యూనిట్ల లోపు ఉండటంతో నాకు జీరో బిల్లును అందజేశారు. దీంతో చాలా సంతోషంగా ఉంది. సాధ్యమైనంత వరకు 200 యూనిట్లలోపు వాడుతూ బిల్లు రాకుండా జాగ్రత్త పడతాం.

### జీరో బిల్లు రాకుంటే మళ్ళీ దరఖాస్తు చేయాలి....

**రవీందర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ చిట్యాల**



గృహజ్యోతి లబ్ధదారులకు ఎంపిక నిరంతరంగా జరుగుతుంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకందారులు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబం ఈపథకానికి అర్హులు, దరఖాస్తు చేసినా జీరో బిల్లు రాకపోతే ఎంపిడివో, మున్సిపల్, కార్యాలయాలకు వెళ్లి మళ్ళీ దరఖాస్తులు సమర్పిస్తే వారికి కూడా ప్రభుత్వం గృహజ్యోతి వర్తింపజేస్తుంది.

## పంచాంగం అంటనే సైన్స్ : రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సంస్థాన్‌నారాయణపురం,ప్రభాతవార్త

ఖగోళ, గణాంక, సైన్స్ తదితర శాస్త్రాల సమ్మిళితమే పంచాంగం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని జనగాం గ్రామానికి చెందిన సిద్ధాంతి కొండోజు లక్ష్మీనర్సింహాచార్యులు రాసిన శ్రీక్రోధి నామ సం.ర పంచాంగంను హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయన చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరింపజేశారు. అద్భుతమైన శాస్త్రీయ పద్ధతిలో పంచాంగం రాసిన సిద్ధాంతిని మంత్రి వెంకట్‌రెడ్డి అబినందించారు. ఈ కార్యక్రమంలో కంచకట్ల సంపత్, ఎం.వెంకటాచారి, మారోజు భాస్కర్, కొండోజు ముక్తేష్, అనంత్‌శర్మ, శంకర్‌శాస్త్రి, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్ తదితరులున్నారు.

## దేవాలయాలు అధ్యాత్మికకు నిలయాలు : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:**

దేవాలయాలు అధ్యాత్మికకు నిలయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియాలోని సీతారామచంద్రస్వామి అలయంలో సంప్రోక్షణ పూజా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేవాలయాలు మానవులు క్రమబద్ధంగా జీవించడానికి దోహపదడతాయన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించగా అర్చకులు అశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రైస్‌మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, వర్కాల సుధాకర్‌రెడ్డి, వర్కాల శ్రీనివాస్‌రెడిన్డ, పాంపాటి శ్రీనివాస్, పూర వేణు, చెరుపల్లి ముత్యాలు, మందా నరేందర్‌రెడ్డి, కాకునూరి చిననారాయణ; నరేందర్‌రావు, ముఖ్య నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## చౌటుప్పల్‌కు చేరిన సోమనాధుని వజ్రలింగం రథయాత్ర



**చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త**

మహా శివరాత్రి సందర్భంగా సైలెన్స్ రి ట్రీట్ సెంటర్ మహా దేవపూర్ బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రాంరభమైన రథయాత్ర సోమవారం రెండో రోజు మండలంలోని ఆరెగూడెం, కాట్రేవు తదితర గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో సాగింది. దివ్య స్వర్ణిమ రథం గత ఐదు సం.రాల నుంచి 6 వేల గ్రామాల్లో లక్షలాది మంది భక్తులకు భగవంతుని సందేశం, రాజయోగమును వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. వీధుల్లోకి రథం వచ్చిన సందర ్భంగా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో మంగళ హారతితో సోమనాథ్ వజ్ర లింగేశ్వరుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివ్య దర్శనం, ప్రసాదం, సోమనాధునీ మమాత్యం వివరిస్తూ ఒక నిమిషం పాటు మెడిటేషన్ చేయించారు. అవగాహన కల్పించారు.

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**-ఎమ్మెల్సీ కవిత**




**నల్లగొండ అర్బన్, మార్చి 11, ప్రభాతవార్త:-**

అగ్రవర్ణాలకు సంబంధించిన సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖను అవమానించారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ఇది చాలా దౌర్భార్యమని సీఎం వెంటనే బేశరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని స్పీకర్‌కు వినతిపత్రం ఇస్వే ఆనాడు కూడా దళితుడుకి వినతిపత్రం ఇచ్చారని రేవంత్ అవమానించారని గుర్తు చేశారు. ఇవాళ మహిళలకు 47 శాతం రిజర్వేషన్లతో ఉద్యోగాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారన్నారు. గురుకులాల్లో 85శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు కేసిఆర్ జీవో ఇచ్చారని, దాన్ని ఇచ్చారని, దాన్ని కాంగ్రెస్ తీసివేసిందన్నారు. సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని యువతను మభ్యపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. బీసీలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందకు కోసమే రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన విషయంలో కాలయాపన చేయొద్దని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనన్నారు. ఖచ్చితంగా లోకల్ బాడీ ఎన్నికలకు ముందే 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అందరికీ అండగా తాము ఉంటామని...జై భీం...జై బీసీ, జై పూలే నివాదంతో ముందుకెళ్తామిన స్పష్టం చేశారు.

## మూడు నెలలుగా నిలిచిపోయిన అభివృద్ధి పనులు

**30కోట్ల వ్యయం అంచనా..**
**అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజిలు**
**ఎక్కపడితే అక్కడ మురికి నీరు**
**దోమలు,ఈగలకు ఆవాసాలుగా....**
**అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**చండూరు,11మార్చి,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీలో రూ.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు గత మూడు నెలలుగా నిలిచిపోయాయి.గత మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు అభివృద్ధి పనులు ప్రారంభించినప్పటికీ , ఎన్నికలు రావడంతో ఎక్కడికక్కడ పనులు నిలిచిపోయాయి.అనంతరం ప్రభుత్వం మారడంతో, ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పనులలో నాణ్యత చేపట్టలేదని,ఈ సందర్భంగా పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిదంగా రోడ్డు విస్తరణలో 45 ఫీట్ల వెడల్పుతో విస్తరిస్తున్నట్లు కాంట్రాక్టర్ చెబుతున్నప్పటికీ ఒక్కోచోట ఒక్కో రకంగా నిర్మించినట్లు కొందరు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.ఈ సమీక్షా సమావేశానికి కాంట్రాక్టర్ రాకపోవడం, పనులపై అభ్యంతరాలు రావడంతో ఎమ్మెల్యే సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం జారీ చేసిన జివోలో రోడ్డు మద్యనుండి ఇరువైపులా 50ఫీట్ల చొప్పున 100 ఫీట్లకు రోడ్డును విస్తరించాల్సి ఉండగా, 90ఫీట్ల మేరకే పరిమితం చేశారు. ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్డును వంద ఫీట్లకు విస్తరించాలని ప్రణాళికలు రూపొందిస్తే ఎవరి ప్రయోజనం కొరకు 90 ఫీట్లకు తగ్గించారనే ఆసక్తికర చర్చ ప్రజల్లో జరుగుతోంది.పనుల నిలుపుదల,నిబంధనల ఉల్లంఘలతోపాటు నాసిరకంగా చేపట్టారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మున్సిపాలిటీలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలతో వచ్చే దుమ్ముధూళితో స్థానికులు,వ్యాపరస్తులతో పాటు వివిద పనుల నిమిత్తం వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు.ఈ దుమ్ముధూళితో వతావరణం కాలుష్యం కావడమేకాకుండా దుర్గంధం వెదజల్లుతోంది. ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.డ్రైనేజీలో నీరు నిలువడంతో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ,మలేరియా,వైరల్ ఫీవర్ తదితర వ్యాధులబారిన పడుతున్నారు.దీంతో ప్రజలు ఆంధోళన చెందుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు. ఏదిఏమైనప్పటికీ సంబందిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పనులు కొనసాగింపుపై మున్సిపల్ కమీషనర్‌ను వివరణ కోరగా, ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు వచ్చినతరువాతనే పనులు చేస్తామని కాంట్రాక్టర్ చెబుతున్నాడని ,త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు.





## బిసి కుల గణనకు చట్టబద్ధత కల్పించాలి

**-ఎమ్మెల్సీ కవిత**

**నల్గొండ అర్బన్, మార్చి11, ప్రభాతవార్త:-**

ఆసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిసిల కులగుణనకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్యే భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. నల్గొండ పట్టణంలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో భారత జాగృతి,యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పూలే జయంతికి నెలరోజుల సమయం మాత్రమే ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పూలే విగ్రహం ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు.అనంతరం గడియారం సెంటర్‌లో జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాల వేశారు.దేశంలో 1931 సంవత్సరంలో చివరిసారిగా కులగుణన చేశారని, బిసి కులగణన వెంటనే చేపట్టాలన్నారు. ఉద్యోగ,విద్య బిసిలను ఎంతమందో మనకు అంతా వాటా ఉండే విధంగా ఉద ్యమకార్యచరణ రూపొందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.కులగణలపై కాంగ్రెస్,బిజెపి పార్టీ నాయకులకు చిత్తశుద్ది లేదన్నారు.మండల కమీషన్‌కు వ్యతిరేకంగా ఆనాడు రాజీవ్‌గాంధీ మాట్లాడారని 1996 సంవత్సరంలో రూ.4500కోట్లతో కులగణన చేసి కనీసం వాటిని బయట కూడా రానివ్వలేదని కాంగ్రెస్ పార్టీ విమర్శించారు.నేడు దేశ వ్యాప్తంగా ఎంత మంది బిసిలు జడ్జీలు ఉన్నారని రాహుల్‌గాంధీ అంటున్నారని,75ఏళ్లు పాలించింది మీ కాంగ్రెస్ పార్టీ కాదని రాహుల్ గాంధీని ప్రశి ్నంచారు.పార్లమెంట్‌లో పూలే విగ్రహం ఉన్నాక ఆసెంబ్లీలో ఉంటే తప్పేంటని వారు పేర్కొన్నారు.బిసి కులగణనపై బిహార్, కర్ణాటక ప్రభుత్వాలు ఓ ప్రణాళిక ప్రకారం చట్టం చేసి ముందుకు పోయారని తెలిపారు.కులగణన చేసిన రిజర్వేషన్లు కోటా తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ బిసి సబ్‌ప్లాన్ తీసుకొచ్చి 20వేల కోట్ల నిధులు ఇస్తామని ఇప్పుడు ఆ ఊసే మరిచారని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేల కోట్లు నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ పూలే ఫ్రంట్ చైర్మన్ గట్టు రామచందర్‌రావు, సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బిసి నాయకులు జూలూరి గౌరిశంకర్,రాజూరాం యాదవ్, బొల్లా శివకుమార్,దూదిమెట్ల రాజ్‌యాదవ్,పల్లె రవికుమార్, పంకజ్ యాదవ్, లక్ష్మీనారాయణ, ఆయా బిసిల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మంచినీటి సమస్య ఉంటే వెంటనే స్పందించండి

### ఇంచార్జ్ ఎంపిడివో సత్యప్రభ

త్రిపురారం,11మార్చి,ప్రభాతవార్త:



ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులవల్ల నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించాలని ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అఆన్నరు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో భూగర్భ జలాలు అడుగంట పోవడంతో ప్రస్తుతం మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, దానిని అదిగమించేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామ పంచాతీ తీర్మాణాల మేరకు అవసరం ఉన్న చోట పైప్‌లీకేజి, చేతి పంపుల మరమ్మత్తులు, నల్లాల బిగింపు తదితర చర్యలు చేపట్టి ప్రజల సహకారంతో నీటి వృధాను అరికట్టాలన్నారు. అదేవిదంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఉపాధిహామి పనులలో కూలీలకు పనులు కల్పించి లేబర్ రిపోర్టును పెంచాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి నిర్దేశిత పని ప్రదేశంలో నిర్ణీత సమయంలో నిర్ధారిత కొతలతో కూలీలకు గరిష్ట వేతనం పడేలా చూడాలన్నారు.వన నర్స రీల మొక్కలను సంరక్షించడంతోపాటు అవసరమైనచోట షేడ్ నెట్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాదిహామి పనుల పర్యవేక్షణను సంబందిత అధికారులు నిరంతరం చూడాలన్నారు.ఆమె వెంట ఏపివో శ్యామల తదితరులు ఉన్నారు.

# నిరంతర మంచినీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు

### వార్తకు స్పందన

### ఈఈ లక్ష్మినారాయణ

త్రిపురారం,11మార్చి,ప్రభాతవార్త:



మిషన్ భగీరథ పథకంగా ద్వారా ప్రతి ఇంటికీ నిరంతరం మంచినీటి సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్‌భగీరథ గ్రిడ్ కార్యనిర్వహణ ఇంజనీర్ లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ నెల 9 శనివారం వార్త దినపత్రికలో ప్రచురితమైన "పల్లె గొంతు ఎండిపోతుంది.. దాహం తీర్చే నాథుడేడి" అనే శీర్షికన వెలువడిన కథనానికి స్పందించిన మిషన్ భగీరథ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మంచి నీటి సరఫరాపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మండలంలోని బొర్రాయిపాలెం, రాజేంద్రనగర్,లోక్యాతండా గ్రామాలలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులతో పాటు పైపులైను లీకేజిలను పరిశీలించారు.అనంతరం యుద్ధప్రాతిపదికన వాటికి మరమ్మత్తులు చేపిట్టి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ మధు మాట్లాడుతూ చేతి పంపుల నిర్వహణ స్థానికంగా గ్రామ పంచాయతీలు చేపట్టాలని, అవసరమున్నచోట గేట్ వాల్స్,బోర్ పంపుల పైపుల ఏరాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.నీటి వృధాను అరికట్టి అందరి సహకారంతో మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు.వారి వెంట గ్రిడ్ డీఈ నిరంజన్ సిన్హా, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ బోడ మోహన్‌గాంధీ,పంచాయతీరాజ్ ఏఈ ,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి గార్లపాటి వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పట్టేం భిక్షపతి,లింగం రాధిక,అజ్మత్,తదితరులు ఉన్నారు.

# బిజెపిని ఓడించేందుకు కలిసికట్టుగా పోరాడుదాం

### -పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలి

### -మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త



జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి దేశ ప్రజల భవిష్యత్‌పై అధారపడి ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అనుధిఫంక్షన్‌హాల్‌లో లెనినింజ..పునాధులు అనే అంశంపై నియోజకవర్గస్థాయి స్టడిసర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌తో కలిసి అయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా జీవించే ఈ దేశంలో మతోన్మాద రాజకీయం జరుగుతుందని, ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్దిపొందుతున్నారన్నారు. మోడి పాలనలో పేదలు మరింత పేదరికంలో పడిపోయారని, కేవలం కార్పొరేట్లకు మాత్రమే ప్రజల సంపాదన దోచిపెడుతున్నాడని విమర్శించారు. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పోరాడుతున్నామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు జిల్లా అద్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, జగదీష్‌చంద్ర, పాండు, వినోద్‌నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, రామ్మూర్తి, గాదె పద్మ, సత్యనారాయణరావు, కృపాకర్‌రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పాపానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ,మార్చి 11ప్రభాతవార్త

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలంలో పలు ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేయగా మధ్యాహ్నం వరకే బడులకు తాళాలు వేసిన పుట్టలగడ్డ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేసి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పక్కదారి పట్టిస్తున్న ఉపాధ్యాయులు మారుమూల గిరిజన తండాల్లో విద్యార్థులకు చదువులు అందని ద్రాక్షలా మారాయన్నారు. అయన వెంట ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడావత్ జగన్, కుర్రా సైదానాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ వీరన్ననాయక్, నగేష్‌లున్నారు.






# సిసి రోడ్డు పనులు ప్రారంభం

త్రిపురారం,11మార్చి,ప్రభాతవార్త:



మండలంలోని అంజనపల్లి,సత్యంపాడు తండా,రూప్లా తండా గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను సోమవారం ఎంపిపి అనుముల పాండమ్మ,జడ్పీటిసి దనావత్ భారతీలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో అంతర్గత రహదారులను సిసిలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,ధనావత్ భాస్కర్‌నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజి ఎంపిపి ధన్‌సింగ్ నాయక్, తాజా మాజి సర్పంచులు అవిరేండ్ల వీరయ్య,ధనావత్ మంగా, కిషన్ నాయక్, నాయకులు ఉషా నాయక్,జయరాం నాయక్,రవి నాయక్,తదితరులు ఉన్నారు.

# 5లక్షల మెజార్టీతో రఘువీర్‌ని గెలిపించాలి

### -యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్



మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థిగా పోటీ చేసుకున్న కుందూరు రఘువీర్‌రెడ్డిని 5లక్షల భారీ మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్ అన్నారు. సోమవారం దామరచర్ల మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ యువనాయకులు రఘువీర్‌రెడ్డికి ఎంపి టికెట్ ప్రకటించడంతోనే గెలుపు ఖాయమైందన్నారు. 400 సీట్లు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపికి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. పదేండ్ల పాలించిన బిఅర్ఎస్ ఒక్క నోటిఫికేషన్ వేయలేదన్నారు. మన కాంగ్రెస్, మన ప్రభుత్వం, మన ఎంపి, మన ప్రజాపాలన నినాదం ప్రజల్లోకి తీసుకపోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు శివకుమార్, కాసాని విజయ్‌యాదవ్, కృష్ణానాయక్, కుర్ర నాగరాజుయాదవ్, వెంకటేష్, మున్నా పవన్,సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన నాగులపహాడ్ జాతర ఉత్సవాలు

## వివిద క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం

పెన్‌పహాడ్,11మార్చి,ప్రభాతవార్త:

ఈ నెల 7వ తారీఖు నుండి శివరాత్రి సందర్భంగా మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ త్రికుటేశ్వర ఆలయం వద్ద ఆలయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రారంభమైన జాతర ఉత్సవాలు శివపార్వతుల విగ్రహాలను గ్రామంలో పురవీధులగుండా బాజా బజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించి స్వామివారి కళ్యాణ పీటలపై కూర్చున్న దంపతుల చేతులమీదుగా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.కాగా సోమవారంతో జాతర ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డి,మహిళా కోలాటాల పోటీలను దాతల సహకారంతో నిర్వహించగా,గెలుపొందిన క్రీడాకారుల టీంలను స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు.వాలీబాల్ క్రీడలో కోదాడ ప్రధమ,తడకమళ్ల ద్వితీయ, పిల్లలమర్రి తృతీయ,నాగులపహాడ్ చతుర్థ స్థాయిలో గెలుపొందాయి.కబడ్డీ క్రీడలో దోసపహాడ్ ప్రథమ,హుజూర్‌నగర్ ద్వితీయ,చిలుకూరు తృతీయ,నాగుల పహాడ్ చతుర్థ, దాసారం పంచమ,వేములపల్లి షష్టి స్థాయిలలో గెలుపొందారు.అదేవిదంగా మహిళా కోలాట పోటీల్లో పాచ్య నాయక్ తండా ప్రథమ, చిలుకూరు



ద్వితీయ, సింగోని తండా తృతీయ,నాగులపాటి అన్నారం చతుర్థ బహుమతులు గెలుచుకున్నట్లు ఉత్సవ కమిటి చైర్మెన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సంకరమద్ది దామోదర్‌రెడ్డి,సంకరమద్ది నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మెన్‌లు ఒగ్గు దేవయ్య, పోగుల జానయ్య,సంకరమద్ది పుల్లారెడ్డి, కమిటి సభ్యులు రాయిలి శ్రీనివాస్, నారాయణ కృష్ణరెడ్డి, నారాయణ ప్రవీణ్‌రెడ్డి,కుర్రి శ్రీనివాస్, ఒగ్గు సతీష్,ఏపూరి నాగేష్, ఏదుల్ల రాంరెడ్డి, కొండ జానకి రాములు, మీసాల నాగయ్య,హర్షరెడ్డి, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారానికి గురైన మైనర్ బాలికను ప్రభుత్వపరంగా సాయం అందించాలి

## - బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనుంజయనాయుడు

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలో ఇటీవల అత్యాచారానికి గురైన మైనర్ బాలికకు ప్రభుత్వపరంగా సహాయం అందించాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి వెంకటయ్య, మహిళ సమాఖ్య సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్‌తో కలిసి నేరేడుచర్లలో మాట్లాడుతూ అభం శుభం తెలియని 14సంవత్సరాల బాలికపై సుమారు 45 సంవత్సరాలు ఉన్న వ్యక్తి అత్యాచారానికి పాల్పడటం అమానుషమని, తక్షణమే స్పందించిన పోలీసుల పాత్ర ప్రశంసనీయమని, జరిగిన అన్యాయానికి నష్ట పరిహారంగా ప్రభుత్వం కనీసం రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అలాగే



కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు కోరారు. అలాగే మైనర్ బాలిక చదువు, ఆరోగ్య బాధ్యత ప్రభుత్వమే భరించాలని జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వం అందాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించే విధంగా తగు చర్యలు చేపట్టాలని వారన్నారు. నిందితుడు సుభానీని తక్షణమే అరెస్ట్‌చేసి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో నేరేడుచర్ల ప్రాంతంలో ఇలాంటి చర ్యలు పునరావృతం కాకుండా నిందితుడి పట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్

# మిర్యాల దేవాలయ చైర్మెన్‌గా రామచంద్రరావు

నూతనకల్,11మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో రెండో భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటి చైర్మెన్‌గా గోరుగంటి రామచంద్ర రావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజి సర్పంచ్ మెంచు చక్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు దరిపెల్లి వీరన్నలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైస్ చైర్మెన్‌గా మెంచు వెంకన్న, డైరెక్టర్లుగా ఏర్పుల కొమరమల్లు,కాసం ప్రసాద్, ఇరుగు దివ్య,కాట్ల రేణుక ,కొమ్ము రవీందర్‌లను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అదేశానుసారం ఎన్నుకున్నట్లు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే సామేల్‌ను ఎన్నికైన సభ్యులందరూ వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నెం దశరథ,నాయకులు ఇరుగు కిరణ్, యామగాని రమేష్, వేల్పుల లింగయ్య, గుణగంటి వెంకన్న, అనంతుల శ్రీనివాస్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## .ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి

మోతె,11మార్చి,ప్రభాతవార్త:



ఆటో డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై ప్యాసింజర్ ఆటోలను తనిఖీ చేశారు.ఈ తనిఖీలో పరిమితికి మించి ప్రయాణికులతో ఉన్న 3 ఆటోలను పట్టుకుని సూర్యాపేట మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్‌కు అప్పజెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కేసు నమోదు చేస్తామని అన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు చేరకున్న పది పరీక్ష ప్రశ్నాపత్రాలు

నూతనకల్,11మార్చి,ప్రభాతవార్త:

ఈ నెల 18వ తారీఖునుండి నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు సోమవారం చేరినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ ,ఎస్ఐ జూకూరు సైదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలను స్టేషన్‌లో భద్రపరిచి సబ్జెక్టులవారిగా పరీక్షా కేంద్రాలకు అందజేయడం జరుగుతుందని



పేర్కొన్నారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# గోడ కూలీ ఇద్దరు బీహార్ కార్మికుల మృతి

మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త



రైస్‌మిల్ గోదాం గోడ కూలి మీద పడి బీహార్ రాష్ట్రంలోని బెగుసరాయి జిల్లా దున్ని మండలం కనౌసి గ్రామానికి చెందిన కార్మికులు దుర్మరణం చెందిన సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ శివారులోని భరణి రైస్‌మిల్లులో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్‌పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన సుమారు 50మంది భరణి రైస్‌మిల్లులో హమాలీలుగా పనిచేస్తున్నారు. గోదాంలో ఉన్న బస్తాలను మిల్లింగ్ కోసం బయటకు తీస్తున్నారు. ఈ క్రమంలో గోదాం మధ్యలో ఉన్న ఎత్తయిన గోడ కూలి హమాలీలపై పడిపోయింది. హమాలీలు అందరూ గోడకూలుతున్న విషయాన్ని గమనించి బయటకు పారిపోయారు. గోడ ప్రక్కనే బస్తాలు ఎత్తుతున్న రాంమూర్తియాదవ్(55), రఘువీర్‌సాహూ(46) ఇద్దరు గోడ కింద పడిపోయారు. పై నుంచి వందల బస్తాలు పడిపోయాయి. దీంతో మిల్లు యాజమాన్యం కార్మికులు అప్రమత్తమై సమీపంలో ఉన్న జేసిబి తీసుకొచ్చి బస్తాలను తొలగించారు. శిథిలాల నుంచి ఇద్దరినీ బయటకు తీయగా అప్పటికే ఇద్దరు మృతి చెందారు. మృతి చెందిన ఇరువురు కుటుంబాలకు నష్టపరిహారం అందించి అదుకోవాలని బీహార్ కార్మికులు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు పరిహారం అందించి అదుకుంటామని మిల్లు యాజమాన్యం హామీ ఇచ్చినట్లు తెలిసింది. మృతదేహాలను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు.మృతుల కుటుంబాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సిఐ వీరబాబు తెలిపారు.

# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, మార్చి 11 ప్రభాతవార్త



హిందువులు ముస్లీంలు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు అన్నారు. రంజాన్ ఉపవాహసదీక్షల ప్రారంభం సందర్భంగా సోమవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పిస్ కమిటి సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ కులమతాలకతీతంగా శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, వార్డు కౌన్సిలర్లు, హిందు సంఘాల ప్రతినిధులు మదన్‌మోహన్, పందిరి కృష్ణ, చిలుకూరి శ్యామ్‌లు హాజరవగా సిఐలు సుధాకర్, నాగార్జున,ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విప్

ఆలేరు ప్రభాతవార్త:

పేద ప్రజల సంక్షేమమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండల కేంద్రం గొలనుకొండ గ్రామంలో 62,272 గల సర్వే నెంబర్‌లలో 10 ఎకరాల 30 గుంటల భూములలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన 179 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల నివాస స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముందుగా లబ్ధిదారులు ఎవరు గృహప్రవేశం చేస్తారో వారికి రూ.లక్ష బహుమతిగా అందజేస్తానని అన్నారు. ఈ కాలనీని ఇందిరమ్మ కాలనీ రామిరెడ్డి కాలనీ నామకరణం చేశారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమగాని హరిబాబు, సిపిఎం నాయకులు తీగల వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి దుపటి వెంకటేష్, సిపిఎం నాయకులు పౌల్, ఎంపీపీ గందమాల అశోక్, డీసీసీ అధ్యక్షులు ఆడెం సంజీవ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి బాగుంటేనే వారి కుటుంబం బాగుపడుతుంది

## -ఆప్టిమస్ ఎండి అనిల్

ప్రభాతవార్త తుర్కపల్లి:

మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో శివారులో ఉన్న ఆప్టిమస్-3 ఎండి అనిల్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రామలింగంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆప్టిమస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల సభకు ఆయన ముఖ్యఅతిదిగా హాజరై ఒక కుటుబంలో మహిళ బాగుపడితేనే వారి కుటుంబం బాగుపడుతుందని ఆయన అన్నారు. కంపెనీ స్థాపించినప్పటి నుండి గ్రామంలోని కొన్ని సమస్యలకు తమ కంపెనీ దృష్టికి వస్తే తీర్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాంజాల కళా, కంపెనీ సీఈఓ భాస్కర, హెచ్‌ఆర్‌లు ఉమా రావు, సుబ్రహ్మణ్యం, దేవేందర్ రెడ్డి, నాగుల మల్లికార్జున్, ఎంపీడీవో రాజ్, త్రివిక్రమ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, గ్రామ కార్యదర్శి, గ్రామ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన

## -ప్రసాద వితరణ చేసిన చిన్నం నగేష్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలో హరే రామ హరే కృష్ణ ఏక నామ సంకీర్తన అత్యంత భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. అత్యంత మహిమ గల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. రాత్రి 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, పబ్బోజు శ్రీనివాసులు, నమిల బాలకృష్ణ, దాచేపల్లి శ్రీను, చట్లపల్లి శ్రీధర్, ఉప్పల నర్సింలు, బిజ్జాల నర్సింలు, కందుకూరు నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బిర్రు శ్రీనివాసులు, బిర్రు భాగ్యలక్ష్మి, గౌటే బాలరాజు, పెద్ది సంతోష్, బెజగం శేఖర్ నంగునూరు రాజు, నాళ్ల శేఖర్, చామకూర భద్రయ్య, ఉప్పల స్వప్న, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. చిన్నం నిరశ జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం చిన్నం నగేష్, కుమార్తె చిన్నం ఆరాధ్య కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. అర్చకులు ఆశీర్వచనం చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



# జీరో కరెంట్ బిల్లు బాధితుల బాధలు తీరేదెప్పుడు

వలిగొండ ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలల్లో అమలులో భాగంగా ప్రజా పాలనలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో కొంత మంది అర్హులైనా ప్రభుత్వ పథకాలు చేరడం లేదని లబ్ది పొందని బాధితులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందించే పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. జీరో బిల్లుల విషయంలో గ్రామాల్లో గందరగోళం నెలకొంది. అన్ని అర్హతలు ఉండి జీరో బిల్లు రానివాళ్లు పంచాయతీ అధికారుల చుట్టు, విద్యుత్ అధికారుల చుట్టు తిరుగుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో వందల సంఖ్యలో ఉన్నారు. సోమవారం ఒక్కరోజు వందల మంది ఒక్కసారే ఎంపీడీవో కార్యాలయానికి తరలి రావడంతో అధికారులు చేసేది లేక పోలీసు బందోబస్తుతో బాధితులను లైన్‌లో పంపించి దరఖాస్తుల సవరణ చేస్తున్నారు. పాత పద్ధతిలో కరెంట్ బిల్లు రావడంతో బ్రతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు రోజుల తరబడి గ్రామాల్లో ఉంటూ దరఖాస్తుల సవరణకు తిరుగుతున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా దరఖాస్తుల సవరణకు వచ్చే బాధితుల్లో ఎక్కువగా వృద్ధులు, చిన్నపిల్లల తల్లులు, నిర్లక్షరాస్యులు ఉన్నారు. వచ్చి పడిగాపులు కాస్తుండటం గమనార్హం. దరఖాస్తుల సవరణ పూర్తయ్యేదెన్నడు మా సమస్యలు పరిష్కారమయ్యేదెప్పుడని అధికారులను బాధితులు కోరుతున్నారు. ఏ గ్రామానికి ఆ గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ చేపేట్టాలని, వేసవికాలం ప్రారంభం కావడంతో ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన ముందుకు వెళుతుండగా అధికారుల నిర్లక్ష్య కారణంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుచున్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# పట్టపగలే కత్తితో దాడి

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:



భువనగిరిని వీడని నయీమ్ అనుచరుల ఆగడాలు, భువనగిరి ఈ ఏరియా ఆసుపత్రి సమీపంలో సాయితేజ డయాగ్నస్టిక్ యజమాని శిగ నరేష్‌పై హత్యాయత్నం, అందరూ చూస్తుండంగానే కత్తితో దాడి చేసిన నయీమ్ అనుచరుడు, రౌడీ షీటర్ బాబా, నరేష్ ఒంటిపై రెండు సార్లు కత్తితో దాడి చేసిన బాబా, త్రుటిలో తప్పించుకొని భయంతో పరుగులు తీసిన నరేష్, ఆసుపత్రికి తరలింపు, ఒక్కసారిగా భయందోళనకు గురైన స్థానికులు. వివరాల్లోకి వెళితే రోజు మాదిరిగానే డయాగ్నస్టిక్స్ సెంటర్ వద్ద నిలబడి ఉండగా అప్పటికే మాటు వేసి ఉన్న బాబా కత్తితో దాడి చేయడం ప్రారంభించాడు. తుట్టిలో తప్పించుకున్న నరేష్ చికిత్స చేయించుకుని అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

-నరేష్‌ను పరామర్శించి ఎమ్మెల్యే కుంభం

విషయం తెలుసుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న నరేష్‌ని పరామర్శించి డిజిపితో ఫోన్‌లో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు.


# రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్య

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:

ఆదివారం రాత్రి 12:30 గంటల సమయాన రాయగిరి యాదాద్రి స్టేషన్‌లో కేఎం నెం 246/4-6ల వద్ద దిగువ లైన్‌లో వెళ్ళే గూడ్స్ రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి సుమారు 60 సంవత్సరాలు గల వ్యక్తి బీసీఎఫ్‌సీ గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొని మరణించాడు. అతని ఒంటిపైన తెలుపు రంగు లుంగీ ఆకుపచ్చ, గోల్డ్ కలర్ అంచు కలదని, గోధుమ రంగు శాలువా, రుద్రాక్ష మాల వేసుకొని ఉన్నట్లు వృద్ధుడి జేబులో ట్యాబ్‌లెట్స్ కోంబాలస్ గుర్తించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావు తెలిపారు. వృద్ధుడి శవాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గది యందు భద్రపరిచినట్లు ఎవరైనా వివరాలు తెలిపిన మొబైల్ ఫోన్ నెం.8712568454, 9848222169లకు సమాచారం ఇవ్వగలరని కోరారు.

# భువనగిరిలో పట్టపగలే చోరీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరి పట్టణంలోని ఇంది రానగర్‌లో పట్టపగలే చోరీ జరి గింది. ఇటుకల స్వామి ఇంట్లోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి రెండు తులాలు బ ంగారం, కొంతనగదు ఎత ్తకె ళ్లారు. తాళం వేసి ఉన్న ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని బాధితులు తెలిపారు. విధుల నిమిత్తం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం వచ్చే లోపు ఘటన జరగడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎండిపోయిన చెరువులు, కుంటల లీజు రద్దు చేయాలి

**- మత్స్య కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం శ్రీను**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10సంవత్సరాలు గడిచినా మత్స్యకారుల జీవితాలలో ఎలాంటి మార్పు రాలేదని, వేసవికాలంలో నీళ్లు లేక ఎండిపోయిన కుంటలు, చెరువుల లీజు రద్దు చేయాలని మత్స్య కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. సోమవారం మత్స్యకార్మిక సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారుల పరిశ్రమ అభివృద్ధిశాఖకు మత్స్యకారుల సంక్షేమం పట్ల శ్రద్ధ లేదన్నారు. గత ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ అని చెప్పి నాణ్యమైన పిల్లలు ఇవ్వకపోగా కాంట్రాక్టర్లకు లబ్ది చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఎన్‌సిడిసి నుండి తెచ్చిన రూ.1000 కోట్ల రుణాలు, సంక్షేమ పథకాలలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ ద్వారా న్యాయవిచారణ జరిపితగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వందలాది మంది మత్స్యకారులు వృత్తి ప్రమాదంలో చనిపోయినా మత్స్యశాఖ నుండి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇన్సూరెన్స్ అందక కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నాయని వారిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, పిట్టల నాగేశ్వరరావు, సీతయ్యలు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా లక్ష బిల్వార్చన

**- ఘనంగా గణపతిహోమం, రుద్రహోమం**

మేళ్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సందర్భంగా లక్ష బిల్వార్చన, శివపంచాక్షర జపములు, నందీశ్వరపారాయణము, సహస్రనామ అర్చనలు, మూలమంత్ర మూర్తి మంత్ర జపములు, ఏకాదశ మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకములు, పార్వతి పరమేశ్వరుల ప్రత్యేక ఆరాధనలు, నిత్యపూర్ణాహుతి, హారతులు, మహానివేదన, మంగళనీరాజనములు, గుడిసేవలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలస్థాయి ఎద్దుల పందెములు, మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. సుమారు లక్ష మంది తిలకిస్తున్నారు. తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో అన్నప్రసాద వితరణ సమ్మర్ధంగా సాగుతుంది. మహా సిమెంట్‌వారి ఉచిత మంచినీటి సరఫరాకేంద్రంలో భక్తులందరికీ రాత్రింబవళ్లు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. సాంఘిక, పౌరాణిక నాటకములు, డ్రామాలు, భజన కోలాటములు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువవగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఎస్‌ఐ పరమేష్, ఎంపిడివో అజ్గర్ అలీ, ఆర్టీసి డిఎం శ్రీహర్ష, విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కునిశెట్టి నాగేంద్రబాబు, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, ధర్మకర్తలు ఒరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, గణేష్, గోవిందరెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్, కొండారెడ్డి, నర్సింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌గా రమణారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం

**- చిల్లేపల్లి సహకార సంఘం కాంగ్రెస్ కైవసం**

**- కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సాహం**

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త





చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్‌గా సోమవారం నిర్వహించిన ఎన్నికలలో మండలంలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన మల్లిరెడ్డి రమణారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక కావడంతో కాంగ్రెస్ కైవసమైంది. జనవరి 30న బిఆర్ఎస్ పార్టీకి చెందిన సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుండిదింపి అనంతరం తాత్కాలిక చైర్మన్‌గా ఫిబ్రవరి 7న గంగ రంగారెడ్డిని నియమించారు. పూర్తికాలం చైర్మన్ ఎన్నికకై ఈనెల 7న నోటిఫికేషన్ విడుదల చేశారు. నేడు ఎన్నికల అధికారి ఇందిర అధ్వర్యంలో ఎన్నిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సహకార సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా చిల్లేపల్లికి చెందిన డైరెక్టర్ కొండ పిచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వైస్ చైర్మన్ గంగ రంగారెడ్డి, డైరెక్టర్లు మలిగిరెడ్డి హేమలత, మల్లిరెడ్డి రమణారెడ్డి, పెద్దపంగ ముత్తమ్మ, మాలోతు గోవిందు, పేర్వాల రంగారెడ్డి, బొజ్జ సైదమ్మ, వల్లా వెంకటయ్యతో కలుపుకొని 8 మంది డైరెక్టర్లు హాజరయ్యారు. ఎన్నికల అధికారి ఇందిర నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించగా మొదట ముకుందాపురం గ్రామానికి చెందిన డైరెక్టర్ గంగ రంగారెడ్డి, చింతకుంట్ల గ్రామానికి చెందిన డైరెక్టర్ మల్లిరెడ్డి రమణారెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా కల్లూరు గ్రామానికి చెందిన బొజ్జ సైదమ్మ బలపరిచారు. నిర్దేశిత సమయంలో ఒకే ఒక్క నామినేషన్ రావడంతో మల్లిరెడ్డి రమణారెడ్డి చైర్మన్‌గా ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. అనంతరం నియామకపత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం ...

చిల్లేపల్లి సహకార సంఘం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఎన్నిక పూర్తయిన వెంటనే సహకార సంఘం కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, జడ్‌పిటిసి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు ఆధ్వర్యంలో చైర్మన్‌గా ఎంపికైన మల్లిరెడ్డి రమణారెడ్డిని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంజేటి జ్యోతిబాబు, చలసాని శ్రీనివాసరావు, చిత్తమళ్ల సైదులు, పారేపల్లి సత్యనారాయణ, వల్లపురెడ్డి వెంకన్న, మామిడి వెంకన్న, కొడిద మనోజ్, ఎక్కలూరి వెంకటరెడ్డి, ఇరుగు నాగరాజు, బొరిగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా మహా పూర్ణాహుతి ఉత్సవం

**- ఘనంగా ముగిసిన మహా సౌరయాగం**

మేళ్లచెరువు మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం త్రిచ మహాసౌర అరుణ ద్వాదశ ఆవరణపూర్వక మహా సౌరయాగం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా మహా పూర్ణాహుతి ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహాసౌరయాగ ముగింపు కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి., 30రోజులపాటు రాత్రింబవళ్లు నిరంతర యాగం, ప్రతినిత్యం సకల దేవీదేవతల హోమాలు, నిత్య సూర్యనమస్కారాలు, నిత్యపూర్ణాహుతి, భారీస్థాయిలో నిత్య అన్నప్రసాదవితరణ, దైవనామ స్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, సాయిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, తిరునగరు రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరిన 10 ప్రశ్న పత్రాలు

**- ఈనెల 18నుండి పరీక్షలు ప్రారంభం**

**- మండల విద్యాధికారి చత్రునాయక్**

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త



ఈనెల 18 నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు సోమవారం నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ఎస్ఎస్‌సి బోర్డునుండి వచ్చిన రెండవ సెట్ ప్రశ్నపత్రాలను మండల విద్యాధికారి చత్రునాయక్ స్వాధీనపరచుకొని పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యధావిధిగా 7 సబ్జెక్ట్‌లపై 7 ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని 19 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ని 645 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. నేరేడుచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, శ్రీవాణి, ప్రగతి పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, మూడు కేంద్రాలలో కలుపుకొని 39మంది ఇన్విజిలేటర్లు, ముగ్గురు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఒక ఛీఫ్ సూపరింటెండెంట్‌లను నియామకం చేసినట్లు తెలిపారు.

# పంట పొలాల్లో విద్యుత్ తీగల ఇబ్బందులపై సమాచారం ఇవ్వాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ తీగల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత రైతులు తక్షణమే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ట్రాన్స్‌కో ఏఈ సోమవారం ప్రకటనలో తెలిపారు. పంట కోతల సీజన్ మొదలైన నేపథ్యంలో పంట పొలాల్లో కరెంటు లైన్లు క్రిందకు ఉన్నట్లు గమనించినట్లయితే అవి వరికోత మెషీన్లకు తగిలే ప్రమాదం ఉన్నందున వరి కోత సమయంలో సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# జానకీపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక



గూండల ప్రభాతవార్త: అడ్డగూడూరు మండలం జానకీపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య శాఖ అధికారి ఎండి.జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కేశబోయిన ఎంకన్న, ఉపాధ్యక్షులు యాట యాదగిరి, కార్యదర్శి గద్దగూటి రవి, సంఘం డైరెక్టర్లుగా గద్దగూటి సంతోష్, యాట నాగరాజ్, కేశబోయిన యాకన్న, కేశబోయిన ప్రభాకర్, కేశబోయిన ఎల్లయ్య, గద్దగూటి రాములు ఎన్నుకోవడం జరిగింది. పరిశీలకులుగా మెప్మా రాష్ట్ర నాయకులు దాసరి వీరన్న ముదిరాజ్, సంఘ సభ్యులు కేశబోయిన యాకస్వామి, కేశబోయిన సాయి, గద్దగూటి అరుణ్, గద్దగూటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 46 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



శాలిగౌరారం ప్రభాతవార్త: కట్టంగూరు గ్రామానికి చెందిన గాధగోని సైదులు, గాధగోని జానకి రాములుకు చెందిన అశోక్ లేలాండ్ నెంబరు టీఎస్ 05 యుఎఫ్ 6292 నందు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని ఆకారంగా గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 93 బస్తాలు అనగా 46.5 క్వింటాలు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా నల్లగొండ జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సహాయంతో శాలిగౌరారం ఎస్ఐ అవిలయ్య తమ సిబ్బందితో కలిసి అట్టి వాహనాన్ని పట్టుబడి సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించి క్రైం నెం 41/2024 యు/ఎస్ 420 ఐపీసీ, సెక్ 7 ఆఫ్ ఈసీ ఎక్ట్‌గా కేసు నమోదు చేశారు. ఈ కేసు నందు నేరస్తుల నుండి అశోక్ లేలాండ్ టీఎస్ 05 యుఎఫ్ 6292, మారుతి సుజుకి ఆల్టో ఏపీ 29 బీఎం 2793 వాహనాలను రూ.90వేలు సీజ్ చేశామని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐలయ్య తెలిపారు.

## పంటలు ఎండిపోయి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలి -సీపీఎం



మోత్కూర్ ప్రభాతవార్త: అరుకాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, బావుల్లో, బోర్లలో, భూగర్భ జలాలు అడుగంటి పంట ఎండిపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పొలడుగు గ్రామంలో రైతుల ఎండిపోయిన వరిపంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి అధికారులతో సర్వే చేయించి, పంటలు ఎండిపోయిన ప్రతి రైతు కుటుంబానికి, ఎకరానికి ముప్పై వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్యమ్మ, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, రైతులు దడిపల్లి నవనీత, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారులకు ఆదేశం




మోత్కూర్ ప్రభాతవార్త: మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్ల వెడల్పు నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశించారు. మోత్కూరు మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రోడ్ల వెడల్పుకు ఎలాంటి ఆటంకాలు కల్పించకుండా నిర్మాణ పనులు త్వరగా చేయాలని, మురికి కాలువల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని ఆయన ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహా రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ బడ్జెట్ ఆదాయ వనరుల అంచనాను తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి వార్డులలో నీటి ఎద్దడి రాకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, అందుకు మున్సిపల్ చైర్మన్‌గా నా వంతు సహకారాలు అందిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు ఘనంగా నరసింహ ఫాతిమా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిగూడెంలో త్రాగు నీటి ఎద్దడి, పట్టించుకొని పాలకులు

వేములపల్లి ప్రభాతవార్త: మండుతున్న ఎండలతో అల్లాడుతున్న ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు త్రాగునీరు అందకపోవడంతో గుక్కెడు మంచినీళ్ల కోసం అనేక ప్రయాసాలు పడుతున్న పాలకులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామ ప్రజలు అధికారులు, పాలకుల పనితీరుపై మండిపడుతున్నారు. వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో గత పదిరోజుల నుంచి మంచి నీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని మహిళలు మండిపడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు అంతంతా మాత్రం వచ్చేవని, అధికారులు గ్రామానికి రావాల్సిన నీటి పైప్ లైన్ గేట్ వాల్ బంద్ చేయడంతో అసలే రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని మిషన్ భగీరథ ఇన్ ఫ్రా అధికారులను అడిగితే మాకేమి తెలియదు ఏమైనా ఉంటే ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అడగాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు నిస్సయతతో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు రానున్న వేసవిని, మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు అవసరమైన త్రాగు నీటిని సరఫరా చేయాలని కోరారు.






## మత్స్య,పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా వెంకన్న

నూతనకల్,11మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గంగరబోయిన వెంకన్న సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా కమలాకర్,సహాయ పర్యవేక్షకులుగా షేక్ జబేసాబ్‌లు హాజరైనట్లు తెలిపారు ఉపాధ్యక్షులుగా ఇండ్ల ప్రసాద్, కార్యదర్శిగా గుర్రాల భరత్,డైరెక్టర్లుగా ఇండ్ల వెంకన్న, ఇండ్ల శ్రీను,ఇండ్ల లింగయ్య, ఇండ్ల రవీందర్,గుర్రాల రఘు, ముదువు సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన అధార్ సెంటర్ ప్రారంభం

### - హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

తిరుమలగిరి సాగర్, మార్చి 11, (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్‌లో మండలానికి కేటాయించిన



నూతన అధార్ సెంటర్‌ను తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డిలు సోమవారం సర్వశిక్ష అభియాన్ నుంచి అలర్టైన అధార్ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. నూతన అధార్ సెంటర్ ఉండడం వలన మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధార్ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. పలు రకాల అధార్ పనులను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. అధార్ సెంటర్ ఏర్పాటు చేయడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ నాగండ్ల వెంకటరెడ్డి, పసుపులేటి కృష్ణ, మహేశ్వరం రాంబాబు, నోవా, మధు, ప్రభాకర్‌రెడ్డి, వల్లవాయి అశోక్, జూపల్లి గోపి, పాతనబోయిన సురేష్, అధార్ సెంటర్ నిర్వాహకుడు జూపల్లి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘాలకు శిక్షణ

వేములపల్లి ప్రభాతవార్త: ప్రతి మహిళ ఆర్థికంగా పొదుపు చేసుకోవాలని, ఆర్థిక అక్షరాస్యత ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జగదీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యతపై మహిళా సంఘాలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రామలింగయ్యతో కలిసి మాట్లాడారు. మారుతున్న జీవనశైలి ఆధారంగా ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష భీమా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ వేములపల్లి మేనేజర్ దేవర గోపి, ఫైనాన్సిల్ లిటరసీ కౌన్సిలర్ మాతంగి అనిల్ కుమార్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, ఏపిఎం అనూక్, సీసీలు గోపి, రమణయ్య, సురేందర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఐసిడిఎస్ సిడిపివో కవిత

**చిట్యాల రూరల్, మార్చి 11, ప్రభాతవార్త:** పౌష్టికాహారం అందిస్తేనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని ఐసిడిఎస్ సిడిపివో కవిత అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని మహాత్మా గాంధీ గుడిలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు పోషక పదార్థాలున్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఎనీమియా, ఈసిసిఈ ప్రాముఖ్యతను వివరించారు. వివిధరకాల ఆహార పదార్థాలు, కూరగాయలు బతుకమ్మలతో పాటు పలు సామాగ్రిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు రోజా, పారిజాత, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిండి డ్యామ్‌లో వ్యక్తి ఆత్మహత్య

మృతుడు మునుగోడు వాసి

*డిండి,మార్చి 11, ప్రభాతవార్త*



డిండి డ్యామ్‌లో పడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి డ్యామ్‌లో గుర్తు తెలియని మగ శవం ఉందని స్థానికుల సమాచారంతో డిండి పోలీసులు రంగంలోదిగి సంఘటనాస్థలానికి చేరుకుని జాలర్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీయగా అతని నెక్కరులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మునుగోడుకు చెందిన చెరుపల్లి గిరీష్ అని తెలిసింది. దీంతో పోలీసులు అతని సోదరుడైన చెరుపల్లి కిరణ్‌కు సమాచారం అందించారు. కాగా గిరీష్ గత కొద్ది కాలంగా ఉద్యోగం లేదని మానసికంగా చాలా బాధ పడుతుండేవాడని అతను సోదరుడు చెరుపల్లి కిరణ్ తెలియజేశారు. అందులో భాగం గానే శ్రీశైలం వెళ్తున్నా అని చెప్పి వచ్చి తిరుగు ప్రయాణంలో ఇలా ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈమేరకు మృతుని సోదరుడు చెరుపల్లి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టమ్ చేసి కుటుంబసభ్యులకు అందజేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా గిరిజన నేతను నియమించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్‌గా గిరిజన నేతను నియమించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ గిరిజన పార్టీ నాయకులు కోరారు. సోమవారం హైద్రాబాద్‌లో తెలంగాణ భవన్‌లో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న గిరిజన నాయకులు అనంతరం మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చి గిరిజనులకే పార్టీ ఇంచార్జ్‌గా నియమించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇంచార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇతర పార్టీలో చేరినందున ఖాళీ అయిన పదవిలో గిరిజనులకు అవకాశం ఇస్తే పార్టీ బలోపేతం అవుతుం దని అన్నారు. నియోజకవర్గంలో మఠంపల్లి, మేళ్లచెరువు, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లో గిరిజనులు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, పార్టీపరంగా గిరిజనులకుఅవకాశం ఇవ్వాలని కోరారు. వీరికి మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని త్వరలో తేపికబురు అందిస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎంపిపి పార్వతి కొండానాయక్, జడ్‌పిటిసి జగన్‌నాయక్, నాయకులు, న్యాయవాది నగేష్‌రాథోడ్, వెంకటేశ్వర్లునాయక్, కృష్ణా నాయక్, రామారావునాయక్, శ్రీనునాయక్, నరినాయక్, అశోక్‌నాయక్, భూక్య రవినాయక్, కేష్లానాయక్, సైదానాయక్, వీరునాయక్, నరేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి అనుగ్రహముతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



**దేవరకొండ, మార్చి 11, ప్రభాతవార్త:** వీరభద్ర స్వామి అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కమలాపురం గ్రామంలో భద్రకాళి సమేత పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని కోరారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య,కాశిరెడ్డిరవీందర్‌రెడ్డి, అనుపటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 14న పిఎం విశ్వకర్మ యోజన పథకంపై అవగాహన సదస్సు

*దేవరకొండ, మార్చి 11, ప్రభాతవార్త:*

సంప్రదాయ చేతివృత్తులు, హస్త కళాకారులను బలోపేతం చేయడంతో పాటు ఆర్థికంగా చేయూత అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వర్మ యోజన పథకంపై ఈనెల 14న పట్టణంలో తాటికల్ ఎక్స్ రోడ్ వద్ద టిటిడి కళ్యాణ మండపంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటీ సభ్యులు భవాని ప్రసాద్, చెన్నమోని రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.45 గంటలకు సమావేశం ఉంటుందని, దరఖాస్తుదారులు 10 నిమిషాల ముందే హాజరై విజయవంతం చేయాలని బిక్షపతి తెలిపారు.



## అధైర్యపడవద్దు....మీకు అండగా మేం ఉన్నాం

- బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి
- నాలుగురోజుల్లో హుజూర్‌నగర్‌లో కార్యకర్తల సమావేశం
- ఇన్‌చార్జీ ఇప్పుడే వద్దు.....సమన్వయకమిటీ వైపే మొగ్గు
- బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది....సరైన సమయంలో సరైన నిర్ణయం...

*హుజూర్‌నగర్(గరిడేపల్లి) మార్చి 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బిజెపిలోకి చేరిన నేపధ్యంలో సోమవారం నియోజకవర్గ ముఖ్య నాయకులతో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ముఖ్యనాయకులు కూడా పాల్గొన్నారు. నాయకులను ఉద్దేశించి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతు నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, మీఅందరికి అండగా మేం ఉంటామని భరోసా ఇచ్చారు. ఎలాంటి కష్టమొచ్చినా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా నిలుస్తామని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులకు,కార్యకర్తలకు ఇటు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, అటు కోదాడు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అందుబాటులో ఉంటారని, వారితో పాటు బడుగుల లింగయ్యయాదవ్, తాను ఉంటామని తెలిపారు. మూడు,నాలుగురోజుల్లో హుజూర్‌నగర్‌లో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో అందరి అభిప్రాయం మేరకు ప్రస్తుతం 5గురు సభ్యులతో కూడిన సమన్వయ కమిటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ఇన్‌చార్జీ ఇప్పుడే వద్దు...**

మొదట నియోజకవర్గ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి అనంతరం కొద్దిరోజుల్లో పార్టీ ఇన్‌చార్జీగా నియమించనున్నట్లు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు చెప్పినట్లు సమాచారం. ఆసాంతం నాయకుల్లో ధైర్యం నింపేవిధంగా మాట్లాడినట్లు తెలిసింది. వ్యక్తులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని ఇలాంటి సమయంలోనే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లాలని తెలిపినట్లు సమాచారం.

**ఇన్‌చార్జీలుగా తమకే అవకాశం ఇవ్వాలి :**

నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జీ బాధ్యతలు తమకే ఇవ్వాలంటు పలువురు నాయకులు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ పేర్లను పరిశీలించాలని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. నియోజకవర్గం వారిగా ఇన్‌చార్జీలుగా కోరుకుంటున్న వారిలో నేరేడుచర్ల మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, దొండపాటి అప్పిరెడ్డి,గరిడేపల్లి నుంచి కడియం వెంకటరెడ్డి,కీత రామారావు, మఠంపల్లి మండలంలోని ఎంపిపి కొండానాయక్, హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బ్రహ్మారెడ్డి,పాలకీడు, చింతలపాలెం నుంచి మరో ఇద్దరు ఉన్నట్లు సమాచారం. ,,,,,,,,,

## నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

- రూ.20 లక్షలతో బూరుగడ్డలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ శంకుస్థాపన
- ఎంపిపి గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 11 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచారం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న ఆరోగ్యకేంద్రం పల్లె దవాఖానా నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం డిసిఎంఎస్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్‌లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. పల్లె దవాఖానా పూర్తవుతే బూరుగడ్డ మాచారం, కరక్కాయలగూడెం గ్రామాలకు వైద్యసేవలు అందుతాయన్నారు. ఇవేగాకుండా హుజూర్‌నగర్ పట్టణంలోప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధికి రూ.5 కోట్లు, సిటి స్కాన్ ఏర్పాటుకోసం మరో రూ.2 కోట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. పల్లె ప్రాంతాలలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా మంత్రి సహకారంతో ముందుకు వెళతామని తెలిపారు. ప్రభుత్వం ఆర్టీసి బస్సుల్లో ఉచితప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పేదలకు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌వో నిరంజన్, డాక్టర్ పుష్పలత, డిటిసిఎస్ కమలాకర్, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ సాముల శివారెడ్డి, నాయకులు ఎండి.నిజాముద్దీన్, దొంగరి సత్యనారాయణ, ఎరగాని భిక్షం, గద్దం నాగయ్య, రాగం లింగయ్య, అజ్మతుల్లా, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ ముత్తయ్య, ఇందిరాల రామకృష్ణ, ప్రత్యేక అధికారి తుమ్మల శ్రీనివాస్,యరగాని నర్సింహారావు, బత్తిని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా ప్రారంభమైన యాదగిరీషుని బ్రహ్మోత్సవాలు !













### మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండాసురేఖ, రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీరు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి, రాచకొండ కమీషనర్ తరుణ్‌జోషి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, దేవాదాయ శాఖ అడిషనల్ కమీషనర్ కే.జ్యోతి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి దేవస్థాన వేదపండితులు ఛతుర్వేదములతో వేదాశీర్వచనం అందజేశారు. దేవాదాయ శాఖ అధికారులు, అనువంశిక ధర్మకర్త, కార్యనిర్వహణాధికారి, దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. వీరికి స్వాగతం పలికిన వారిలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎం.రామకృష్ణారావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారికి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా 6.30 గంటలకు మృత్సంగ్రహణము, అంకురారోపణ కార్యక్రమాలు, ప్రధానార్చకులు, ఉపప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, పారాయణీకులు, పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదగిరీషుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి















### మొదటి పేజీ తరువాయి

అనంతరం ముఖ్యమంత్రి సాంప్రదాయ దుస్తులతో రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో కొండపైకి 10.40 నిమిషాలకు చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఇతర అర్చక బృందం వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి దంపతులు ఉత్తర రాజగోపురం గుండా ప్రధాన ఆలయంలోకి ప్రవేశించి తూర్పు ద్వారం నుండి మొదటగా క్షేత్రపాలక ఆంజనేయస్వామి దర్శనం చేసుకుని ప్రధాన ఆలయంలోకి చేరుకున్నారు. ప్రధాన ఆలయంలో గర్భగుడిలో స్వయంభుల దర్శనం చేసుకుని ముఖ్యమంత్రి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రధాన ఆలయంలోని ముఖమండపంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గీతా దంపతులు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ప్రభుత్వం తరుపున సోమవారం బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను ఆలయ అధికారులకు, అర్చకులకు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి సత్కరించారు. ప్రధానాలయంలో ముఖ మండపంలో ముఖ్యమంత్రి దంపతులతో పాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలకు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలో వేద ఆశీర్వచనం సత్కారం పొందిన ముఖ్యమంత్రి ఇతర మంత్రులు స్వామి వారి జ్ఞాపికను ఆలయ చైర్మన్ నరసింహామూర్తి ముఖ్యమంత్రికి అందజేయగా, అభిషేక లడ్డూ ప్రసాదాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావు దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీస్వామి వారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రికి అందజేసి సత్కరించారు. 11.33 గంటలకు ఆలయం నుండి బయటకు వచ్చారు. పలువురు అధికారులు మంత్రులతో కలిసి రోడ్డు మార్గాన 11.35లకు ప్రెసిడెంట్ షూట్‌కు బయలుదేరిన ముఖ్యమంత్రి 11.55 నిమిషాల ప్రత్యేక హెలికాప్టర్‌లో భద్రాచలంకు ప్రయాణమయ్యారు. సాఫీగా విజయవంతంగా ముఖ్యమంత్రి పర్యటన సాగడంతో అటు అధికారులు ఇటు ఆలయ అర్చకులు పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకుని సంతోషం వ్యక్తం చేశారు.

### 19 గంటల పాటు పోలీసుల అదుపులో యాదగిరిగుట్ట

బ్రహ్మోత్సవాలలో మొదటి రోజు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు ఇతర మంత్రులు పాల్గొంటున్న నేపథ్యంలో పోలీసులు 20 గంటల పాటు యాదగిరిగుట్టను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సీపీ తరుణ్‌జోషి నేతృత్వంలో డీసీపీ రాజేష్‌చంద్ర పర్యవేక్షణలో పోలీసులు ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి సోమవారం ఉదయం 12.20 గంటల పాటు పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. భక్తులకు కూడా సోమవారం ఉదయం 11 గంటల వరకు ఎలాంటి దర్శనాలు లేవని ముందుగానే విస్తృతప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా సీఎం పర్యటనలో బందోబస్తుకు ఏసీపీలు 8 మంది అడిషనల్ డీజీపీలు 4, సీఐలు 11 మందితో పాటు మొత్తం 450 మంది ట్రాఫిక్, ఏఆర్ ఫోర్స్, సీఎం సెక్యూరిటీ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యటనకు ఎలాంటి అడ్డంకులు లేకుండా బందోబస్తు నిర్వహించి సక్సెస్ అయ్యారు. ముఖ్యమంత్రి వెంట ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మోత్కూపల్లి నర్సింలు తదితరులు న్నారు.

# డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో భద్రతా వారోత్సవాలు

పాలకవీడు మార్చి 11 (ప్రభాతవార్త)

పాలకీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో 53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్య క్రమాన్ని సంస్థ వైస్ ప్రెసిడెంట్, సేఫ్టీ కమిటీ ప్రసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు, సిజిఎం (పి అండ్ఏ) ఎస్.నాగమల్లేశ్వరరావు, మరియు సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రటరీ పి.ఎస్.రావులు కలిసి నిర్వహించారు. ఉత్సవాల ముగింపు ప్రణాళికను అనుసరించి సేఫ్టీ కమిటీ కన్వీనర్ వేణు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు మాట్లాడుతూ భద్రత నియమాలను అనుసరించడం ద్వారా కర్మాగారాలే కాకుండా సమాజంలోని అన్ని వ్యవస్థలు కూడా విలువైన ఆస్తి నష్టాలను, వెలకట్టలేని ప్రాణాలను కాపాడుకోవచ్చని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా నడుచుకోవాలన్నారు. భద్రతా వారోత్సవాలలో వివిధ అంశాలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు. భద్రతా విధానాలను వివరిస్తూ సేఫ్టీ కమిటీ తరుపున సాంస్కృతిక కార్య క్రమాలను చేపట్టగా



జాతీయ భద్రతా వారోత్సవాలముగింపు సందర్భంగా డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వారు అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని వినతి

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):

సోమవారం తెలంగాణ ఎరుకల సంఘం(కుర్రు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఎరుకల నాంచారమ్మ జాతర గురించి మాసబ్ ట్యాంక్ ట్రైబల్ కమిషనర్ ఆఫీస్ హైదరాబాద్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్రాక్ష నరసింహ, మండలాపురం గోపాల్, వనం రమేష్, రాయపురం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతడీ సురేష్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్బీ స్టేడియంలో జరిగే విజయ సంకల్ప సమ్మేళనంను విజయవంతం చేయాలి

### -బీజేపీ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్

వలిగొండ (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన సోమవారం స్థానిక మండల పార్టీ కార్యాలయం సిఎన్ రెడ్డి కాంప్లెక్స్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు ఎల్బీ స్టేడియంలో జరిగే బూత్ అధ్యక్షులతో విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సభకు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథులుగా విచ్చేస్తున్నారు. కావున మండలంలో ఉన్న బూత్ అధ్యక్షులు మండలంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల కమిటీ సభ్యులు, మోర్చా కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య, సీలోజి శ్రీరాములు, కసరాల అశోక్ రెడ్డి, నాగెల్లి సుధాకర్ గౌడ్, బంధారపు రాములు, మారోజు అనిల్ కుమార్, ఎలిమినేటి వెంకటేష్, కందుల తానిషా, దయ్యాల వెంకటేష్, మంద



నరసింహ, రేగురి అమరేందర్, గండికోట హరికృష్ణ, బుంగమట్ల మహేష్, రామచంద్రు, పోలు నాగయ్య లింగం, మందుల నాగరాజు, యాస అయిల్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జిలు పూర్తి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు తీర్మానం

రాజాపేట (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన రాజాపేటలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారు. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జూన్ 6వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.



## ఘనంగా బసవలింగేశ్వర స్వామి కళ్యాణం

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):



మండలంలో బసవలింగేశ్వర స్వామి కళ్యాణం సోమవారం ఘనంగా జరిపారు. కొత్త మైసయ్య గౌడ్, యాదయ్యలు, కొత్త శ్రీధర్ గౌడ్, లావణ్యలచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ మన్నే వెంకటరెడ్డి, వైసీపీ పాక వెంకటేష్ యాదవ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తప్పక పాల్గొనాలి

మఠంపల్లి మార్చి 11 (ప్రభాతవార్త)

మంగళవారం ఉదయం 10గంటలకు నియోజకవర్గంలోని పాలకీడు మండలం గుడుగుంట్లపాలెం రైతువేదికలో రాష్ట్ర వ్యవసాయశాఖ నిర్వహిస్తున్నటువంటి రైతునేస్తం కార్యక్రమంలో మఠంపల్లి మండలవ్యాప్తంగా రైతులు పాల్గొనాలని మండల వ్యవసాయాధికారి బి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న రైతునేస్తం కార్యక్రమంలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాస్త్రవేత్తలు రైతులకు పరిష్కారమార్గాలు తెలియజేస్తారని, ముఖ్యంగా మామిడి తోటల్లో పిందె రాలటం, వాటి నివారణ చర్యలు, అధిక ఉష్ణోగ్రత వలన పంటల్లో జరిగే నష్టాలు, వాటి పరిష్కారమార్గాలు, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, వాటి అవశ్యత తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్అగ్రికల్చర్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

## సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలు

గుండాల (ప్రభాతవార్త):



జిల్లాలో 20 శాతం సబ్సిడీపై గడ్డి కత్తిరించే యంత్రాలు ఎస్సీ, ఎస్టీ పాడి రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వి.సదానందం తెలిపారు. పశు గ్రాసాలు సాగు చేసే రైతులకు, ఈ గడ్డి కత్తిరించే యంత్రాలు పశు గ్రాసం వృధాను చాలా వరకూ తగ్గించడమే కాకుండా పశువు తినడానికి కూడా సులువుగా చేస్తాయన్నారు. 3 హెచ్‌పి సామర్థ్యంతో పాటు 3 బ్లేడ్స్‌తో పని చేసే ఈ యంత్రం పూర్తి విలువ రూ.48,000 కాగా 20 శాతం సబ్సిడీ అనగా రూ.10,000 పోను మిగతావి రైతు తన వంతు లబ్ధిదారుని వాటాగా రూ.38,000 డిడి రూపంలో అప్లికేషన్ ఫారంతో పాటు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం కూడా జత చేసి సంబంధిత మండల పశు వైద్యాధికారి ద్వారా లబ్ధిదారులు జిల్లా కార్యాలయానికి పంపించాల్సిందిగా తెలియజేశారు.

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

### చిరబోయిన రాజయ్య, బేజాడి కుమార్

ఆలేరు (ప్రభాతవార్త):

అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నూతన కమిటీ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్త సమావేశంలో ఎన్నికల అధికారిగా ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు విన్నపురెడ్డి రాఘవరెడ్డి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా చిరబోయిన రాజయ్య, ప్రధాన కార్యదర్శి బెజడి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా బర్ల బాబు, సహాయ కార్యదర్శిగా పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, కోశాధికారిగా తమ్మడి అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా చిరబోయిన కొమురయ్య, కర్రె స్వామి, పుప్పాల సిద్దులు, కాకల్ల కనకయ్య, గుదె అచ్చయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, కడకంచి బీరయ్య, వంగాల నరసింహారెడ్డి, బడికే ఉపేందర్ ఒకరు కో ఆప్షన్‌గా మొత్తం 15 మందితో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 14న ఢిల్లీలో జరుగు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో మహా పంచాయతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

